★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


CHRISTAVANAADU
Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in


Published from VISAKHAPATNAM | సంపుటి : 6 | సంచిక : 20 | ఎడిటర్ : వై.కనకరాజు | 2012 ఆగస్టు 1-15 | పేజీలు : 12 | ₹ : 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




మరణం మానవునికి ...
మాధవునికి కాదు
- సత్యసాయి



విశ్వాసానికి వ్యతిరేక పదము అవిశ్వాసము కాదు, పిరికితనమని ఎరగాలి.
- డా.దేవసహాయం దండల,
స్పందన, విజయవాడ.



పెట్టేవాడి చేతిని పరమాత్ముడు ఎప్పుడూ వదలడంటారు!
- చలపతి రావు
(ఓనమాలు చిత్రంలో)




★ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు. మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

**★ శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు, స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి.**

**పొ**గడ్తలు మనుష్యులకును, స్తోత్రాలు దేవునికి చెందునని తలస్తే ఆ స్తోత్రాలకు ప్రభువైన యేసుక్రీస్తు అర్హులని తెలియజేయు వివరణ.... బైబిలు ప్రామాణికంగా!

సృష్టిని గూర్చి సమగ్ర వివరణ ఇచ్చు గ్రంథము బైబిలని క్రైస్తవులు నమ్ముదురు. సర్వాధికారియైన దేవుడు సృష్టిని చేయాలన్న తలంపు కలిగిన వెంటనే మొదట తనకు కుమారునిగా మన ప్రభువైన యేసుక్రీస్తును కలుగచేసినట్లు (కనినట్లు) బైబిలు సాక్ష్యమిస్తుంది!

**★ పూర్వకాలమందు (మనవులు ఊహించుటకు అవకాశం లేనటువంటి కాలం) తన సృష్ట్యారంభమున తన కార్యములతో ప్రథమమై నదిగా యెహోవా (తండ్రియైన దేవుడు) నన్ను (మన ప్రభువైన యేసుక్రీస్తును) కలుగచేసెను.**

పై వచనంలో ''నన్ను'' కలుగజేసేనని వ్రాయబడినది జ్ఞానమును గూర్చి అని బైబిలునందు చదువగలం. దేవుడు సృష్టి ఆరంభానికి ముందు తన కార్యములలో మొదటిదిగా జ్ఞానాన్ని కలుగజేసినట్లు తెలిసింది. ఇంతకూ జ్ఞానమంటే బైబిలేం చెబుతుందని లేఖనాలను పరిశీలిస్తే.....

**★ పిలువబడిన వారికే క్రీస్తు దేవుని శక్తియును, "దేవుని జ్ఞానమునై యున్నాడు"**

క్రీస్తుప్రభువు దేవుని జ్ఞానమని, పిలువబడినవారమైన మనకు (క్రైస్తవులకు) తెలిసిన విషయమే. జ్ఞానమైన క్రీస్తు ఈ లోకాన్ని కలుగజేసెనని, ఆయన లేకుండా ఏమియు కలుగలేదని, కలిగియున్నవేవైనా ఆయన (క్రీస్తు) ద్వారానే కలిగినవని బైబిల్లో

**2లో...**

NORTH EAST WEST SOUTH

## ఇదిలాగే సా...గితే!



**ప్ర**స్తుత రాష్ట్రకాంగ్రెస్ పరిస్థితి చూస్తుంటే భవిష్యత్తు అగమ్యగోచరంగానే కన్పడుతోంది. గ్రూపులుగా నాయకులు విడిపోయిన వైనం సుస్పష్టం! సియల్పీ వేదికపై నుంచే పాలనపై విమర్శనాస్త్రాలు వెల్లువెత్తుట పార్టీకి నష్టం కలిగిస్తుందనుటలో సందేహమే లేదు. ఓ ప్రక్క అమాత్యులపై అవినీతి ఆరోపణలు.. రాజీనామాలు. వాటిని ఆమోదించుటలో సందిగ్ధాలు. ఢిల్లీ పయణాలు. ఇలా చెప్పుకుంటూ పోతుంటే ఎన్నో ఎన్నెన్నో. వీటన్నిటి మధ్య సియం కిరణ్‌కుమార్‌రెడ్డి జిల్లాల పర్యటన ప్రజల్లో ఒకింత నమ్మకం కల్గిస్తుందన్న వారూ లేకపోలేదు. సియం మిస్టర్‌క్లీన్ అన్న గుర్తింపు పొందినట్లే మంత్రివర్గమూ అలా గుర్తింపబడాలన్న ఆశ జిల్లాస్థాయి నాయకుల్లోను, కార్యకర్తల్లోనూ బలంగానే ఉంది. ఈ పరిస్థితులు చక్కబడితేనే భవిష్యత్తులో కాంగ్రెస్‌కు మనుగడ ఉంటుందన్న విశ్లేషకుల మాటలు అధినాయకులు గుర్తించాలి. పాలనను గాడిన పెట్టాలి. అలా చేయక, ఇదిలాగే సా...గితే కాంగ్రెస్ భవిష్యత్తు రాబోవు రోజుల్లో ప్రశార్థకమే కాగలదంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మిస్టర్ క్లీన్ ముఖ్యమంత్రి కిరణ్ ఏం చేయానున్నారో వేచి చూడాల్సిందే. ఇదే ఆశాభావాన్ని కార్యకర్తలూ కలిగున్నారని వారి మాటల్లోనే వ్యక్తమౌతుంది.

## యువతే లక్ష్యం!



**చం**ద్రబాబు పార్టీలో యువతను ఉత్తేజపర్చే ప్రణాళికల్లో మునిగి తేలుతున్నారు. జిల్లాల పర్యటనల్లో ఆ విషయం స్పష్టంగా కన్పడు తోంది. పార్టీ కోసం పనిచేసే వారెవర్నీ విడిచిపెట్టం అన్న భరోసా కల్పిస్తున్నారు. కార్యకర్తల మనోభావాల్ని గౌరవిస్తూ బలపరుస్తున్నారు. బిసిలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నారు. ఆయనలో కల్గిన ఈ మార్పు తెదేపా వారిలో నూతనోత్సాహాన్ని కల్గిస్తుందంటున్నారు విశ్లేషకులు. వచ్చే ఎన్నికలే టార్గెట్‌గా చంద్రబాబు ఎత్తుగడలు మరేవిధంగా ఉండనున్నాయో వేచి చూడాల్సిందే!

## జగనొక్కడే... కాని!



**అ**వును, రాష్ట్రరాజకీయాలను సంచలనాల బాట పట్టిస్తున్నదెవరైనా ఉన్నారంటే.. అది జగనొక్కడేనంటున్నారు విశ్లేషకులతో బాటు ప్రజల్లో అనేకులు. దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ పరిపాలన విషాదఘట్టంతో ముగిసిన తర్వాత రాష్ట్రరాజకీయాల్లో పెనుమార్పులుంటూనే ఉన్నాయి. వాటికిప్పటివరకు అంతమే లేదు. అనేక పెనుమార్పులకు మూలం జగనొక్కడేనంటున్నారు. అటు అభివృద్ధి కుంటుబడుటలోను, ఇటు రాజకీయ నాయకుల నిర్ణయాలలోను ప్రతిదానికి జగనే కేంద్రబిందువగుట చూడగలుగుతున్నాం. రాష్ట్ర రాజకీయాల్లో ఇలా ముందెన్నడూ జరగలేదంటున్నారు. దీనికి ముగింపెలా ఉంటుందోనన్న దానిపై సరైన వివరణ ఎవ్వరూ ఇవ్వలేకున్నారు. జరగబోయేదాన్ని కాలమే నిర్ణయిస్తుంది వేచి చూడ్డమే మన పనంటున్నారు. ఏదేమైనా రాష్ట్రంకోసం, నాయకులకోసం క్రైస్తవులు ప్రార్థిస్తూనే ఉంటారు. దైవ నిర్ణయం ఇంకెలా ఉండనుందో వేచిచూద్దాం అంటున్నారు ఆధ్యాత్మికులు.

## మోసపు సాక్ష్యాలతో క్రైస్తవ లోకాన్ని 'బురిడీ' కొట్టిస్తున్న 'పరవస్తు'?!




ఆగస్టు ప్రత్యేక క్రైస్తవనాడులో...

*లోకోక్తి : విద్య ఉద్యానవనం వంటిది. సాగుచేయనిదే పంటరాదు.*

## మతప్రచారాలు... మార్పిడులు జరుగుతున్నాయా?!

తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో బ్రదర్ వైకెయార్ విశ్లేషనాత్మక రచన



విశాఖలో ప్రొఫెసర్ ఎఫ్రాయిమ్ మీటింగులు 2012 ఆగస్టు 28,29,30న జరగనున్నాయి. ఈయన బోధలపై గతంలో 'క్రైస్తవనాడు' ఓ ప్రకటన ఇచ్చింది. అందు నిజానిజాలు తెలుసుకొనేందుకు విశాఖ క్రైస్తవులకో అవకాశం ఇపుడొచ్చింది.

దేవుని సువార్తా పరిచర్యలో 'క్రైస్తవనాడు' పేపరు 7వ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంలో 'క్రైస్తవనాడు కుటుంబానికి' మా అభినందనలు.



ఎడిటర్ : బ్రదర్ వై.కనకరాజు,మంగమ్మ దంపతులు. అల్లుడు : బ్రదర్ ఎ.ప్రేమ్‌కుమార్, శివలక్ష్మి దంపతులు మరియు వారి కుమారులు : స్వర్ణరాజ్‌పాల్, ప్రభురాజ్‌పాల్.
ఎడిటర్ కుమారులు : బ్రదర్ వై.ఎల్.రవిరాజు, బ్రదర్ వై.ధనరాజు

- బైబిల్ విద్యార్థులు, కాపర్లు, విశ్వాసులు మరియు స్నేహితులు



తాను పుట్టిన నేలని, దేశాన్ని ప్రేమించలేని వాడు దేన్నీ ప్రేమించలేడు అదే మాతృభూమి గొప్పతనం.
-సుభాష్ చంద్రబోష్

జీసస్ కాల్స్ (చెన్నై) ఆధ్వర్యంలో

## విశాఖ ప్రార్థన ఉత్సవములు

**తేదీలు : 2012 సెప్టెంబర్ 8 & 9**
**శని మరియు ఆదివారములలో**

**స్థలం : ఆంధ్ర యూనివర్సిటి ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్, విశాఖ.**

**ప్రసంగీకులు :**




సహోదరి ఇవాంజిలిన్ పాల్ దినకరన్

| | |
|---|---|
| చైర్మన్ | : బిషప్ డా. ఎం.ఎ.పాల్ |
| కో - చైర్మన్ | : బ్రదర్ ఎం.ప్రీతమ్ లూక్ |
| జనరల్ సెక్రటరీ | : రెవ. డా. కె. సుధీర్ కుమార్ |
| జనరల్ కన్వీనర్ | : బ్రదర్ కె. పాల్ రమణారావు |
| ట్రెజరర్ | : బ్రదర్ సి.హెచ్. సైమన్ మనోహర్ |

చిరునామా : జీసస్ కాల్స్ ప్రేయర్ సెంటర్, నెం.2-30-13, ఎం.వి.పి.కాలనీ, సెక్టర్ - 6, విశాఖపట్నం -530 017
ఫోన్స్ :0891-2541444, 2546444, 2547444

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




★ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు. మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(మొదటి పేజీ తరువాయి....)

మరో చోట చదువగలం. వాక్యమే దేవుడు. దేవుడైన ఆ వాక్యమే కృపాసత్యసంపూర్ణుడిగా శరీరధారియై మన మధ్య నివసించెనని బైబిలు చెప్తుంది. దాన్ని బట్టి ఆయన దేవుని దగ్గర వాక్యరూపాన (శబ్ద రూపాన) ఉన్న దేవుడని తెల్సుకోగలుగుతున్నాం. ఆయన కూడా దేవుడైనను, దేవుని యొద్దవుండుట విడిచి పెట్టకూడని భాగ్యమని ఎంచుకొనక మన మధ్య మానవునిగా కాలం సంపూర్ణమైనప్పుడు అనగా జన్మించవలసిన సమయం ఆసన్నమైనప్పుడు కృపాసత్య సంపూర్ణునిగా జన్మించెనన్న బైబిలు సాక్ష్యాన్నే మనం అనేకులకు ప్రకటిస్తున్నాం. ఇది ప్రభువు మనకిచ్చిన ఆజ్ఞ. ఎందుకు ఆయన ఈ లోకంలో జన్మించవలసి వచ్చిందని ఆలోచిస్తే మన పాపాలను క్షమించుటకు ఆయన తన పరిశుద్ధ రక్తం చిందింపవలెనన్నది దేవుని ప్రణాళిక యైయున్నది. ఎందుకంటే

★ **రక్తం చిందింపకుండా పాప క్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును.**

రక్తం వలన మాత్రమే మానవుల పాపాలు క్షమించుటకు అవకాశం ఉందని బైబిలు పై వాక్యం ద్వారా బయల్పరుస్తుంది. అలా చిందింప బడిన రక్తం పరిశుద్ధమైనదిగా ఉండాలని దేవుని ఉద్ధేశం. ఎందుకనగా దేవుడు పరిశుద్ధుడు.

రక్తం అనుదానికి దైవగ్రంథమైన బైబిలు ఇచ్చు వివరణ.... ప్రాణం. మన పాపాలకు ప్రాయశ్చిత్తంగా ప్రభువైన యేసుక్రీస్తు తన పరిశుద్ధ రక్తం అనగా ప్రాణం ఇచ్చారు. ఆయన బ్రతుకుకాలంలో ఎంతో పరిశుద్ధునిగా జీవించినట్లు చరిత్రలో అనేక ఆధారాలు కలిగిన బైబిలు నొక్కివక్కాణిస్తుంది. మన పాపాలు తీసివేయుటకు తన పరిశుద్ధ రక్తం శిలువపై కార్చిన ప్రభువైన యేసుక్రీస్తు స్తోత్రార్హుడు.

★ **ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు.**

మనపట్ల ఆయన చేసిన కార్యాలు తలచుకుంటే మన కన్నులకు ఆశ్చర్యం కలగాలి. ఏ మానవుడును ఇతరుల కొరకు అటువంటి కార్యాలు చేయలేదు, చేయబోడు. ఆయా కార్యాలు ఆయన మనకోసం జరిగించినందుకు ఆయనకే స్తోత్రాలు చెల్లింప బద్ధులమైయున్నాము. దేవుని అనేక విధాలుగా తలస్తూ పూజిస్తున్న ఆనాటి రోజులలో.. తండ్రియైన దేవున్ని, ఆయన ఉన్నతత్వాన్ని ఆనాటివారికి బయలుపరచి, గ్రహించుటకు కావలసిన వివేకమును యేసు అనుగ్రహించారని బైబిలు చెప్తుంది. దేవుని ఎరుగుటకు అన్ని విధములుగా మనకు మార్గము చూపే పరిశుద్ధ గ్రంథమే బైబిలు. బైబిలు దేవుని వాక్యము (శబ్దం లేక మాట, వాక్కు). ఆ వాక్యమే మన ప్రభువైన యేసుక్రీస్తు. బైబిలును సంపూర్ణముగా ఎరుగుటయే దేవుని ఎరుగుట. మన బ్రతుకు కాలంలో మనమందరము సంపూర్ణులగుటకు సాగిపోదాం. అలా అందరూ వాక్యములో సంపూర్ణులగుటయే దేవుని చిత్తం.

సంపూర్ణత్వం కోరుకునే వాదందరు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు యందున్న వారై సత్యవంతుని (తండ్రియైన దేవుని) యందున్నారని మరో లేఖనం చెప్తుంది. ఆయన వలన మనము దేవునిలో ఉన్నామన్న మాటే ఇహమందు మనకెంతో ఊరటనిస్తుంది. దేవునిలో ఉండటమంటే మాటలు కాదుసుమా! అదెంతో భాగ్యం. దేవుని, ఆయన మహాశక్తిని ఎరిగినవారికి, ఆ దేవునిని మన ప్రభువైన యేసుక్రీస్తు (బైబిలు) బయలు పరచగా తెలుసుకుంటున్నాము. లేకపోతే దేవునిని తెలుసుకునే అవకాశమే లేదని మన నమ్మిక.

★ **ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచి యుండలేదు.**

పై వాక్యాన్ని బట్టి ఎవరు దేవున్ని చూడలేదని నమ్మాలి. దేవుడే దాన్ని వ్రాయించారు కాబట్టి. దాన్నెవరూ తప్పు పట్టరాదు. అలా తప్పుగా, వాక్యవ్యతిరేకంగా మాట్లాడే అర్హత ఎవరికినీ లేదు. అలా ఎవరైనా మాట్లాడితే బైబిలునందుగల దేవుని ఉద్ధేశాలను పూర్తిగ అకళింపు చేసుకొనని వారిగా వారిని భావించాలి. అలా మాట్లాడువారు తర తరాలుగా వినేవారు మాత్రమే అయివుండి విన్నవాటినే చెప్పువారని బైబిలును పరిశీలనగా చదివి గ్రహించు విజ్ఞులైన క్రైస్తవులు సుళువుగా తెలిసికొందురు. అట్టివారు మీరేమి వినుచున్నారో చూచు కొనుడి అను ప్రభువు ఆజ్ఞను ధిక్కరించిన వారే అనుటకు సందేహమక్కరలేదు. విన్నవి ఎక్కడ చూడాలి అని ఆలోచిస్తే మనకివ్వబడిన బైబిలునందు మాత్రమే నన్నది మనకు తెలియని విషయంకాదు. బైబిలును ధ్యానించుటచే మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మనందరమును నిరపరాధులై యుండునట్లు అంతమువరకు (మన బ్రతుకు కాలం) ఆయన మనలను స్థిరపరచునన్న లేఖనాన్ని బైబిల్లో చూడగలం. పాపమున్న లోకంలో ఉన్న మనల్ని దేవుని కొరకు ప్రజలనుగా, తనకు సహోదరులుగా, ఎంచుకొన్న యేసుక్రీస్తు ప్రభువు స్తోత్రార్హుడు. తన అమూల్యమైన పరిశుద్ధ రక్తంతో మన ప్రతి పాపాలను కడిగి దేవుని చెంతకు చేర్చు బాధ్యత నిరంతరం నెరవేర్చు యేసుక్రీస్తు కంటే మనకు ఈ లోకంలో స్తోత్రార్హుడు ఎవరున్నారు! ఆలోచించండి. ఆయనను గూర్చి బైబిలునందు వ్రాయబడిన మరొక వచనం చూద్దాం.

★ **ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు.**

లోకమునకు శాంతికరమై యున్నాడని బైబిలునందు చదువు మనము, చదువని అనేకులకు అనగా సర్వలోకమునకు ప్రకటింపవలసిన వారము కామా? అలా ప్రకటింపని వారెవరైనా యేసుక్రీస్తు ఆజ్ఞను నెరవేర్చని వారే సుమా! అందుకు రుజువుగా ఆయన మనకు ఇచ్చిన ఆజ్ఞ ఏమిటో చూసి గ్రహించుకుందాం.

★ **మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.**

ప్రభువైన యేసు క్రీస్తును నమ్మి క్రైస్తవులందరూ ఆయన ఆజ్ఞను పాటింపబద్ధులు. మీరు ప్రభువును ప్రకటిస్తున్నారా? మీకై మీరు వేసుకోవాల్సిన ప్రశ్న ఇది. సువార్త (క్రీస్తు జనన, మరణ, పునరుత్థానము) ప్రకటింపకపోతే నాకు శ్రమ అని పౌలు వ్రాస్తే, ఆ శ్రమ పౌలుకు మాత్రమే అని భ్రమించకండి. ప్రియులారా! ఆ మాట క్రైస్తవులందరిని గూర్చి వ్రాయబడిందని గ్రహించి జాగ్రత్తపడండి. అలా మనందరమును "కూడి" ప్రకటిస్తే ఆయన మనకు మాత్రమే కాదు గాని సర్వలోకులకు స్తోత్రార్హులవగలరు. అలా ప్రకటించు భాగ్యం ప్రభువు మనందరకును ఇప్పుడే దయ చేయునుగాక -ఆమేన్

త్వరపడండి! మీ వివరాలు పంపండి!! ప్రచురించుకోండి!!!

7వ, సంవత్సరంలో ప్రవేశిస్తున్న 'క్రైస్తవనాడు' పేపరు ప్రత్యేకంగా రూపుదిద్దుకోనుంది. అందుకోసం అనేకులు తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ ఆయా వివరాలు మాకు ఇస్తున్నారు.. పంపుతున్నారు. వారికి మా కృతజ్ఞతలు. మీ పరిచర్యా వివరాలిచ్చి ప్రకటించుకోవాలనుకున్నవారు వెంటనే సంప్రదించండి.

Call : 9490266640, 9346960601

e-mail : christavanaadu1@yahoo.co.in/ christavanaadu@gmail.com

# పరుగిడువేగమె- ప్రభువు వచ్చువేళాయే

కొమ్మల నడుమ రెమ్మలమీది కోకిలమ్మ నడిగా.
ఎవరు నేర్పారమ్మ నీకు? ఇంత వీనులవిందైన సుస్వర గానం?
నిన్ను- నన్ను సృజించిననిత్యనివాసి యెహోవ దేవుడేను సుమా.

విరజాజులనడిగా సిరిమల్లెలనడిగా
ఎవరు చెప్పారమ్మ మీకు? ఇంత సుగంధ పరిమళాలు వెదజల్లమనీ?
నిన్ను- సృజియించిన అతిసుందరుడు ఆత్మరూపి యెహోవా దేవుడేనమ్మా.

చుక్కలనడిగా, చుక్కలనడుమ జాబిల్లినడిగా,
ఎవరునింపారమ్మ? ఈ జిగులు వెలుగుల కాంతి రవముతోమిమ్ము?
నిను-నన్ను సృజియించిన అపర తేజోమయుడు నీతిభాస్కరుడు యెహోవా దేవుడేను సుమ్మా

హరిణమునడిగా, నాట్యమయూరమునడిగా
ఎవరిచ్చారమ్మ మీకు? ఇంత సౌందర్యములూరు చక్కదనాల సొగసులు?
నిన్ను-నన్ను సృజించిన- మహిమా ప్రభావములతో అలరారు ఆది దేవుడేహోవ సుమ్మా.

కొమ్మకొసనున్న జుంటితేనెపట్టునడిగా.
ఎక్కడివమ్మనీకు? ఇంత కమ్మదనాల తీయదనాలు?
నిన్ను-నన్ను సృజించిన- పరలోక జీవవృక్ష ఫలదాత యెహోవా దేవుడేనమ్మా.

గూడబాతు నడిగా గువ్వనడిగా.
ఎవరు నేర్పారమ్మ మీకు? ఈ బుడిబుడి నడకల వడివడి అడుగులు?
నిన్ను-నన్ను కంటిపాపలా కాపాడు కమనీయ సృష్టికర్త యెహోవా దేవుడేను సుమ్మా.

ఇంతరరుణీయత తన సృష్టికీయంగ
తన ఊపిరిఓసి, స్వరూపమిచ్చి మానవాళిని బ్రోచి
తన్ను అంగీకరించిన వారికి, నిశ్చయముగా-జీవకిరీటమొసగి
పసిడిసౌదాలనడుమ, ప్రభువే ప్రకాశించు దీపకాంతులనడుమ
స్థలమసిద్ధముచేయ వెడలె తండ్రి కడకు
ఇది ఎంత నమ్మదగిన సత్యవార్త!
లెమ్ము సోదరా లెమ్ము జాగుసేయకపరుగిడు
ప్రభునినమ్ము. ఆ ప్రభువేవచ్చువేళాయే అక్షయరూపమివ్వ!



**శ్రీమతి వివేకవతి జో.**
**విజయనగరం**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 6 సంచిక :20 2012 ఆగస్టు 1-15

# హృదయస్థానం



హృదయస్థానం క్రీస్తుదవాలి. అంతకు మించి ఎవర్ని నింపుకున్నా.. నింపుకొంటున్నా... దేవునిలో భ్రష్టులగుట ఖాయం. ఇది బైబిలు చెప్పిన నిజం. ఎవరైనా అనుకోవచ్చు.. తమ హృదయంలో స్థానం క్రీస్తుదేనని. కానీ ఓ సారి పరీక్షించి సరిచూసుకోండి. క్రీస్తుకు హృదయంలో స్థానం లేదనిపిస్తే కనీసం ఇప్పటినుండైనా మారాలి. హృదయం నిండిన దానిని బట్టి నోరు మాట్లాడునని ప్రభువంటే దానర్థం... మన హృదయాల్లో దేవుని వాక్యం నింపుకుంటామని. అలా నింపుకుంటే ఆ వాక్యాన్నే మాట్లాడతామని. తద్వారా దైవాశీర్వాదాలు మెండుగా పొందుకుంటామని. అంతేగాని కొన్ని తప్పుడు మాటలను మాట్లాడిన ఇతరుల్ని చూసి హృదయం నిండిన దాన్ని బట్టి నోరు మాట్లాడుతుందని వారిని చులకన చేయుటకు కాదని గుర్తెరగాలి. హృదయస్థానం క్రీస్తుదైతే... మన బ్రతుకులు దినదినం ప్రవర్థమానమౌతాయి. సంవత్సర సంవత్సరానికి వర్ధిల్లుతాయి. సమాజంలో ఓ మంచి గుర్తింపునిస్తాయి. 'లోకంలో' చిన్న వారమైనప్పటికి 'మహిమ' గలవారంగా గుర్తించబడతాయి. 'కాసు'తో చేయ శఖ్యము కాని కార్యాలను 'యేసు' శక్తితో చేయగలం. మనకు కలిగే ప్రతీమేలును బట్టి యేసుక్రీస్తు పేరట తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తుంటాం. అలాగే మనకు సహాయం చేయువారికీ కృతజ్ఞతలు చెప్పగలం. ఆ సహాయం చిన్నదైనా లేక పెద్దదైనా! శ్రమలున్నా, లేకున్నా, దుఃఖంలోనున్నా, సంతోషంగానున్నా దాన్ని దేవునికే ఆపాదిస్తాం. ప్రతి విషయంలోనూ 'ముందుగా' ఆయన్నే తలస్తూ కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తుంటాం. దినదినం, సంవత్సర సంవత్సరానికి మన 'అభివృద్ధి' లోకస్థులకు తేటతెల్లంగా కన్పింపజేయగలం. ప్రేమయైన దేవుని కలిగి అందరినీ ఒకే విధంగా ప్రేమించగలం. లోకంలో పొందినదేదైనా అది పరిచర్య చేయువారందరికీ 'అక్కర' కొలదీ ఇవ్వాల్సినవారమని గుర్తెరుగుతాం. తద్వారా అందర్నీ సమానంగా చూగడలం. ఎరిగిన దాన్ని ఆచరణలో పెట్టి... క్రీస్తు నెరుగని ఇతరులకు క్రైస్తవుల జీవితాలు ఇంత గొప్పవా అని ఆలోచించేట్లు చేయగలుగుతాం. రేపటి గురించి ఆలోచించక క్రీస్తు కొరకు నేడేం చేయగలమని ఆలోచిస్తాం. ఇవి బైబిలు చెప్పిన సత్యాల్లో కొన్ని. ఇప్పటివరకు చదవబడిన ప్రాముఖ్య సంగతులను మీరు కలిగి ఉంటేనే మీ హృదయంలో క్రీస్తు ఉన్నట్లు. ఇప్పుడు చెప్పండి మీ హృదయస్థానమెవరిదో?!

(....ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై మరలా రిపీటైంది!!)

వై.కె.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

# వీరా క్రైస్తవులు?!

● ధనం కోసం యేసుక్రీస్తును ప్రక్కన పెడుతున్న వైనం! ● లాభార్జన కోసం సత్యం తెలిసినా అదీ విడుచుటకు పూనుకుంటున్న పాస్టర్లు, బోధకులు! ● మొదటి శతాబ్దంలో క్రైస్తవులను చూచి... 'భూమిని తలక్రిందులు చేయువారు' అన్న సాక్ష్యం నేడున్న వారిలో ఎంతమందికి ఉంది?

★ అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునై యున్నారు. వారి నోళ్లు మూయింపవలెను. అట్టి వారు 'ఉపదేశింపకూడని వాటిని దుర్లాభముకొరకు ఉపదేశించుచు,' కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుచున్నారు.

*పై దేవుని మాటకి సాక్ష్యులను గూర్చే ఇప్పుడు మీరు చదవబోయేది!*

ధనం... ధనం... మనిషి చేసిన కరెన్సీ నోటుకు ఆ మనిషే దాసోహమైపోవడం కడుశోచనీయం. క్రైస్తవేతరులు అలా ఉన్నా మనం ప్రశ్నించలేం గాని క్రైస్తవులు కూడా ధనానికి దాసోహమైపోవడం వారి భ్రష్టత్వానికి చిహ్నం. సత్యము అనగా వాక్యము తెలుసుకున్నా.. ధనం కోసం దానిని వదిలి వేయుట నేడు అనేకమంది క్రైస్తవులలో జరుగుతుంది. అందులో అత్యధికులు పాస్టర్లు, బోధకులే. ధనాన్ని ఇచ్చేవారు దేవునికి అనగా వాక్యానికి వ్యతిరేకులైనా వీరికి అనవసరం. వారిస్తున్న ధనమే వీరికి చాలు. వారి దుర్బోధలను వీరు ప్రచారం చేసేస్తుంటారు. వారిని అమాంతం ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కించేంతలా పొగడ్తలతో ముంచేస్తారు. ఆ ధనవంతుడు పొగడ్తలలో మునిగి ఇక అక్కడ్నుంచి దిగడు. ఆ ధనవంతుడు తన సంపాదన యావత్తు పోగొట్టుకున్నంతవరకు వారిని కనికరించరు. అప్పటి వరకు వీరి మనస్సు కుదుటపడదు. చివరకు అతగాడు అన్నీ పోగొట్టుకొని లేమిలోకి వెళ్లిన తరువాత నిర్దాక్షిణ్యంగా వదిలి వెళ్లిపోతారు. మోసగించుటలో ఇదో రకం. ఇంకొందరైతే విదేశాలలో యధార్థమైన సేవాతత్పరులుగా చలామణి అగుతూ అక్కడున్న వారిని స్పాన్సర్ చేయమని అడుగుతారు. వారు సేవకే కదాయని ఇస్తారు. ఇచ్చినదానిని ఇక్కడకు తెచ్చి వీరి దర్పం చూపిస్తారు. యథార్థంగా సేవ చేయమని వారిస్తే, అందులో 90శాతం వీరి సొంత ఖర్చులే! మిగిలిన దానితో సేవ చేస్తున్నామనిపిస్తారు. ఇదేం న్యాయం? ఇలా ధనాపేక్షకై వెంపర్లాడేవారు ఒక్కొక్కరూ ఒక్కోరకం. వీరందరూ క్రైస్తవేతరుల్లా ధనం కోసమే జీవిస్తున్నారే గాని దేవునికోసం కాదన్నది వారి జీవన విధానాన్ని చూస్తే ఇట్టే అర్థమైపోతుంది. ఇక క్రీస్తును నమ్మిన వీరికి, క్రీస్తును నమ్మని ఇతరులకు తేడా ఏంటి? మొదటి శతాబ్దంలో యేసుక్రీస్తు శిష్యులు కూడా వారి జీవితాల్లో ఒక్కొక్కరూ ఒక్కో విధంగా దేవుని కోసం జీవించారు. వారు చేసిన సేవ ఎటువంటి స్వార్థాలు లేకుండా దేవునికి మహిమార్థంగా జరిగినట్లు బైబిలే సాక్ష్యమిస్తుంది. వారూ క్రీస్తులా బ్రతికారు. తోటి సహోదరులను దేవునిలో అభివృద్ధి చెందేలా సహకరిస్తూ ప్రోత్సహించారు. వీరి విషయమై 'భూమిని తలక్రిందులు చేయువారు' ఇక్కడికీ వచ్చియున్నారని ఆనాడున్న ప్రజలే వారిని గూర్చి ఇచ్చిన సాక్ష్యమూ బైబిల్లో చదువగలం. క్రీస్తులో వారి ప్రవర్తన ఆనాడు జీవించే జనులను ఆలోచింపజేసింది.. దేవునికి భయపడినట్లు చేసిందన్నదీ బైబిల్ సాక్ష్యమే. వారు దేవుని కొరకు, యేసుక్రీస్తు కొరకు అలాంటి సాక్ష్యం కలిగి జీవించారు. చివరకు సేవలో వారి ప్రాణాలను సహితం లెక్కచేయలేదని చదువగలం. తుదకు వారి జీవితాలు దేవుని చిత్తానుసారంగా ముగిసాయి. నేడున్న మనకు వారి జీవితాలే మార్గదర్శకాలు. అలా కాకుండా నేటి క్రైస్తవుల్లో కొందరు ధనంకోసం తలక్రిందులైపోతూ వారి జీవితాలకు సాక్ష్యాల్లేకుండా చేసుకుంటున్నారని విజ్ఞులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ఇటువంటివారు ఎంతో కాలం నిలబడరనీ చెబుతున్నారు. దేవుడు ఇటువంటివారికి తగిన ప్రతిఫలం ఇచ్చుటలో వెనుదీయరని నేడెందరో అట్టివారి జీవితాలు సాక్ష్యాలుగా మనకు కనబడుతున్నాయి. దైవోగ్రత వల్ల వారు నాశనపాత్రులైపోతున్నారు. ఒక్కప్పుడు వారిని గౌరవించే ప్రజల్లో తర్వాతి కాలంలో చులకనైపోవుటా చూస్తున్నాం. అట్టి కోవలో ఎవరూ ఉండరాదన్నదే మా ఆకాంక్ష. అందుకు 'దేవునికి స్తోత్రము'. క్రైస్తవులకు దేవుని దగ్గరనుండి ఆశీర్వాదాలే రావాలిగాని శాపాలు కాదు. ఇది గ్రహించి క్రైస్తవులందరూ మున్ముందుకు సాగాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

***Head Office :*** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
***Branches :*** **MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.



2012 ఆగస్టు 13న
**'షష్టిపూర్తి' జరుపుకున్న**
లవ్-ఎన్-కేర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు
**డా. పి.యేసుపాదం.**
*అభినందనలు తెలిపిన క్రైస్తవనాయకులు,*
*కాపర్లు, రాజకీయ నాయకులు.*
*పూర్తి వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో...*

# ఇంకెప్పుడాలోచిస్తారు?!

# దేశానికి క్రైస్తవులైన వారు చేసిన, చేస్తున్న సేవలను గురించి ఇంకెప్పుడాలోచిస్తారు?!

ఇప్పటికే ఆలస్యమైంది!

త్వ
ర
లో..

## కబ్జాదార్లు, మోసగాళ్లు, పిసినార్లు క్రైస్తవులా?!

- ఆక్రమించిన ప్రభుత్వ స్థలాల్లో ఇల్లులు, చర్చీలు నిర్మించిన వారు క్రైస్తవులా?
- అద్దెకున్న ఇల్లు ఖాళీచేయక, దాన్ని సొంతం చేసుకుందామనుకున్నవారు క్రైస్తవులా?
- బైబిలు జ్ఞానమే తెలియని బిడ్డలున్న వారు సేవకులేనా?
- డాక్టరేట్లు, రెవరెండ్లూ, బిషప్‌లు తదితరమైనవి పొందేందుకు ఆరాట పడేవారు వాటి ద్వారా దర్పం చూపేవారు క్రైస్తవులా?
- లోకాశలపై ఉన్న ఆసక్తి బిడ్డలకు బైబిలు నేర్పుటలో చూపని వారు క్రైస్తవులా?
- ఇక్కడ ధనవంతులుగా చలామణి అవుతూ తమ వెలుగు ప్రక్క వీధులకి కూడా ప్రకాశింపజేయని వారు క్రైస్తవులా?
- మేడలు, స్కోడా కార్లు తదితర చరస్థిరాస్తులు కలిగి వారింటికి కాస్త దూరంలోనున్న వారే వారిని ఎరుగకున్నా, తమ కీర్తి తమ ప్రాంతం, జిల్లా దాటకున్నా, ఎవరికీ సేవలో సహకరించకున్నా, సహకరించుటకే మనసొప్పని 'లోభులు' క్రైస్తవులా?

పై కోవకు చెందిన వారెవ్వరూ క్రైస్తవులు కారు.. కాలేరు! ఈ కోవలో ఉన్నవారెవరైనా ఇది చదివిన తర్వాతైనా మార్పు చెందాలన్నదే బైబిలో పట్టున్న వారి మాట. అలా చెప్పే బైబిలు పండితుల మాటలు నమ్ముట శ్రేయస్కరం. దైవాశీర్వాద కారణం. యేసుక్రీస్తు వారమని చెప్పుకుంటూ ఆయన చెప్పినవి చేయక, వారిష్టానుసారంగా చేస్తూ క్రీస్తువారమని చెప్పుకుంటూ పై కోవకు చెందిన వారిగా ఉండి'పోయే వారందరూ' యేసు అన్నట్లు సున్నంకొట్టిన సమాధులేనట! *-బ్రదర్ వైకెయార్*

**అవునా? కాదా?**

## FOR THE SPREAD OF THE GOSPEL

| | |
|---|---|
| Romans 10:1 | Dear brothers and sisters, the longing of my heart and my prayer to God is that the Jewish people might be saved. |
| Ephesians 6:19 | And pray for me, too. Ask God to give me the right words as I boldly explain God's secret plan that the Good News is for the Gentiles, too. |
| 2 Thessalonians | Finally, dear brothers and sisters, I ask you to pray for us. Pray first that the Lord's message will 3:1 spread rapidly and be honored wher ever it goes, just as when it came to you. |
| Philemon 6 | You are generous because of your faith. And I am praying that you will really put your generosity to work, for in so doing you will come to an understanding of all the good things we can do for Christ. |

### For Others

| | |
|---|---|
| Philippians 1:4-5 | I always pray for you, and I make my requests with a heart full of joy because you have been my partners in spreading the Good things we can do for Christ. |
| 1 Timothy 2:1 | I urge you, first of all, to pray for all people. As you make your reqauest, plead for God's smercy upon them, and give thanks. |
| 2 Timothy 1:3 | Timothy, I thank God for you. He is the God I serve with a clear con science, just as my ancestors did. Night and day I constantly remem ber you i my prayers. |
| Philemon 4 | I always thank God when I pray for You, Philemon. |

జీవజలములు మినిస్ట్రీ అధినేత రెవ. ఎ. షాలేమ్ ఇశ్రాయేలు (విశాఖపట్నం) వారి సౌజన్యంతో....

## తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో...

తప్పక చదవండి! దేవుని(వాక్యం)లో బలపడండి!! మరనేకులను బలపర్చండి!!

❑ క్రైస్తవులకు ముగ్గురు దేవుళ్ళా?! ❑ పరిశుద్ధాత్మ అంటే? ❑ యేసుక్రీస్తు దేవుడు కారా? ❑ సిలువ, దానికో ఛున్నీలాంటి వస్త్రం ఉన్న చిత్రాలు చూపే క్రైస్తవులు విశ్వాసులకు నేర్పేదేంటి? అవి చూపుకి అందంగా కన్పడినంతమాత్రాన దేవుని వాక్యానికి అనుకూలమని భావించవచ్చా? 'సిలువ, దానికో ఛున్నీ' ❑ యేసుక్రీస్తు ఫొటో ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా? ❑ క్రీస్తు సంఘమే పరలోకం వెళ్తుందా? ❑ వివాహాల్లో హిందూ సాంప్రదాయాలు పాటించొచ్చా? మూడుముళ్ళు... తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలకు సాదృశ్యమా? ❑ యెరూషలేమును గూర్చి క్రైస్తవ టి.వి.చానళ్లలో చెబుతున్నది లేఖనానుకూలమా? ❑ 'మరనాత' అనొచ్చా...? ❑ బైబిల్‌పై క్రైస్తవేతరుల, ఇస్లాం బోధకుల ప్రశ్నలకు జవాబులు ❑ తప్పుడు బోధకుల నోళ్లు మూయించేది విశ్వాసులే! ❑ ప్రార్థనా వీరులా..?! ❑ స్వస్థతావరం గల భక్తులా..? ❑ ప్రవచనాలు చెప్పగలరా..? ❑ పరిచర్యా ముసుగులో ఆస్తులు కూర్చుకొనుట తగునా? ❑ తీర్పు తీర్చకూడదా? ❑ సేవకులను ఏమీ అనరాదా? ❑ షరరబ్బబ్బబ్బబ్బ ఇదో భాషా? ❑ తెలుగు బైబిల్లో తప్పులున్నాయా? ❑ హీబ్రూ గ్రీకు భాషలు నేర్చుకొనుట తప్పనిసరా..? ❑ సభల్లో... 'ఇదిగో ఇక్కడ పరిశుద్ధాత్మ దేవుడు సంచరిస్తున్నాడు', "ఆయన గాయపడిన హస్తం మనపై అల్లాడుచుండుట చూస్తున్నా.." అనుట వింటాం! ఆ మాటలు నమ్మవచ్చా..? 'బహిరంగంగానే అబద్ధాలు' ❑ సంఘాల్లో, ఫెలోషిప్పుల్లో రాజకీయాలు? ❑ బైబిల్ ఎరుగని కాపర్ల, నాయకుల పిల్లలు! ❑ మొదట్లో 'యేసు'ప్రభువు! తర్వాతి దినాల్లో 'కాసు'ప్రభువే! 'మొదట యేసే తర్వాతంతా కాసే!' ❑ రూపాయలకు డిగ్రీలు, డాక్టరేట్లు అమ్ముకుంటున్న బోగస్ బైబిల్ కాలేజీలు! ❑ అనాధలను ఆదరిస్తామంటూ అడుక్కుతింటున్నవారెందరో! 'సొమ్ము అనాధలది సోకు వీళ్ళది, వీరి పిల్లలది'. ❑ ఆశీర్వాదమంటే స్కార్పియో, స్కోడా కార్లు, మేడలేనా? ❑ సేవకివ్వబడిన సొమ్ములతో ఎకరాలకు ఎకరాలు స్థలాల్లో క్యాంపస్‌లు నిర్మించుకొనుటను బైబిల్ సమర్థిస్తుందా? 'సేవకివ్వబడిన సొమ్ములు ఆస్తులుగా మారుతున్న వైనం!' ❑ రూమాళ్ల వ్యాపారం ❑ మా టి.వి. ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారు 'మోసాల్లో ఇదోరకం!' ❑ దెయ్యాలు వెళ్లగొడతామంటుంటారు ❑ అమాయక విశ్వాసులను మభ్యపరిచి మోసగించే 'లైవ్ ప్రోగ్రాములు' ❑ 'దేవుడు ఇప్పుడే మాట్లాడాడు, కన్పడ్డాడు' అంటూ మోసగిస్తారు.

ఇలా ఇంకా ఎన్నో ఎన్నెన్నో... ప్రతిదానిపై బైబిల్‌ను బట్టి 'క్రైస్తవనాడు' పేపరు వివరణలిస్తుంది. అందు తన మన తేడాలుండవు. దేవుని వాక్యానికే మేం కట్టుబడి ఉంటాం. వాక్యం అర్థంగాక దానికి విపరీత అర్థాలు తీస్తూ తమ పబ్బం గడుపుకొనే ఎవరినీ విడిచిపెట్టం. 'లోకంలో' వారెంతటివారుగా గుర్తింపబడినా దేవుని వాక్యాన్నిబట్టి అట్టివారి అక్రమాలను తేటతెల్లం చేస్తాం. సత్యమేంటో అందరికి అర్థమయ్యే రీతిన వివరిస్తాం. ఇప్పటికే అనేకమందిచే బోధించబడిన లేఖనాతిక్రమాలను 'క్రైస్తవనాడు' లేఖనానుసారంగా అనగా తిరిగి ప్రశ్నించలేని విధంగా వివరించింది. అందుకు 'దేవునికి స్తోత్రము'. రాబోవు పేపర్లను మిస్సవకండి! 'క్రైస్తవనాడు' పేపరు విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకోవాలని కోరుతున్నాం. బైబిల్‌నుబట్టి వ్రాయబడుతున్న ప్రతి ఆశ్చర్యకర అంశాన్ని పాఠకులు ఎప్పటివలే వీలున్నంతమట్టుకు అందుబాటులోనున్న వారందరితోనూ పంచుకోవాలని కోరుతూ...

ప్రేమతో... *- బదర్ వై. కనకరాజు.*



చాకిరేవు



-ఎడిటర్

# పిల్లలు సేవకు వారసులా?
# లేక సేవ పేరున పోగేసుకొంటున్న చర స్థిరాస్తులకా?

★ బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు వృద్ధుడైనప్పుడును దాని నుండి తొలగిపోడు.

క్రీస్తు సేవంటూ కోట్లాది రూపాయలు పోగేసుకుంటున్న వారి పిల్లలెందరో వారి తలిదండ్రులు చేస్తున్న సేవకు వారసుల్లా తెగ ఫీలైపోతుంటారు. ఆ సేవేదో తావే చేస్తున్నామన్న భ్రమలో సేవకుల పిల్లలుండుట వారి బుద్ధిహీనతనే సూచిస్తుంది. అనేకమంది పిల్లలకు బైబిల్లో అవగాహనే ఉండదు. తమ తలిదండ్రులు సేవాముసుగులో విదేశీ, స్వదేశీయుల దగ్గర 'ముష్టెత్తుకు' తెచ్చిందే ఆ సొమ్మని వారు గ్రహింపకుండుట వారి అవివేకాన్నే తెలుపుతుందన్న చర్చలు అనేకమందిలో జరుగుతున్నాయి. దేవుని సేవపై ఆయా దేశాల్లోనున్న వారి నిబద్ధతకు గుర్తుగా వారు ధనమిస్తుంటే దాన్ని సద్వినియోగం చేయక తమ సొంతాస్తులుగా మలచుకుంటున్నారు. పైకి సేవా ముసుగు, లోపల అవి వీరికి మాత్రమే చెందే సొంతాస్తులు. వీరి తదనంతరం అవి వారి పిల్లలకే చెందేట్లు లోపాయికారీ ఏర్పాట్లు చేయుటలో వారి తలిదండ్రులు దిట్టలే. తమ పిల్లల్ని ఆస్థిపరుల్ని చేసేందుకు వారు చూపే శ్రద్ధ దేవుని సేవపై చూపితే ఈ దేశానికి ఇంకెంతో మేలు జరిగేదన్న వాదాలు క్రైస్తవుల్లోనే బలంగా జరుగుతున్నాయి.


ఏ తలిదండ్రులైనా తమ పిల్లల్ని వారు చేస్తున్న దైవ సేవకు వారసుల్ని చేయాలి. వారు సంపాదించిన చరస్థిరాస్తులపై యజమానులుగా వారి పిల్లలకు హక్కు సహజంగానే సక్రమిస్తుంది. కానీ సేవ అలా సంక్రమించదు. సేవను ఆది నుంచీ వారికి నేర్పాలి. తర్ఫీదు నివ్వాలి. ఇతరులు ఇస్తున్న డబ్బుని ఎలా ఖర్చు చేస్తామని వారికి చెబుతున్నారో అలాగే ఖర్చుచేయాలన్న నిజాయితీని తమ పిల్లలకు కన్పరచాలి. అదే వారికి మాదిరిగా ఉంటుందనుటలో సందేహం లేదు. అంతేగాని డబ్బులిస్తున్న వారికి చెప్పిందొకటి, చేసిందొకటి అన్న చందాన ఉండరాదు. ఇలా చేసేవారు మోసగాళ్లే! మోసాలు చేసేవారు క్రైస్తవులు కారు.. కాలేరు. అలా మోసాలు చేసి ఆస్తులు పోగేసుకున్న వారెందరో దైవోగ్రతకు పాత్రులై 'పోయారు'. అందుకు సాక్ష్యంగానే నేడెందరో సేవకులన్నవారు కన్పడుతూనే ఉన్నారని ఆయా జిల్లాల్లో వారినెరిగిన వారి మధ్య చర్చలు జరుగుట మనం వింటుంటాం. కొందర్ని గూర్చైతే ఏ బిడ్డలకోసం ఆస్తులు పోగేసారో ఆ బిడ్డల్నే పోగొట్టుకున్నారనీ విశ్వాసులే చెబుతుంటారు.

***ప్రభువునందు ప్రియులకు!***

ఇప్పటి వరకు మీరు చదివింది సత్యదూరం కాదు. రాష్ట్రంలో ప్రతీప్రాంతంలో సేవా ముసుగులో జరుగుతున్నవే. **సేవకు సహకరిస్తున్న వారి సొమ్మును సద్వినియోగం చేయాలి. తద్వారా మనమూ పోషింపబడాలి. అంతేగాని వారి ధనం మనకు ఆస్తులుగా మారుట హేయం. అలా ఎందరో ఉన్నారు. ఖరీదైన ప్రాంతాల్లో బైబిలు కాలేజీలు కడతామంటారు. చర్చిలు కడతామంటారు. కమ్యూనిటీ హాళ్లు కడతామంటారు. అందినకాడికి అందినంత దండుకుంటారు. ఇంతకూ వారు కడతామన్నవి దేవుని సేవకు అవసరమా? దేవుడు 'కుటుంబాల్ని' కట్టమన్నారే గాని 'కట్టడాల్ని' కాదు. ఇది ఎరిగిన వారికే దేవుని మనస్సు అర్థమౌతుంది. ఈ సంగతి దేవుని పిల్లలమైన మనందరం తెలుసుకోవాలి. అలాగే సేవకు సహకరిద్దామన్న మంచి ఆలోచన కలిగి డబ్బులిచ్చేవారు మరిముఖ్యంగా తెలుసుకోవాలి. తామిస్తున్నదేదైనా సద్వినియోగం అవుతుందో లేదోయని పర్యవేక్షిస్తుండాలి.**

*12 లో..*




➤ అంతర్జాతీయంగా నిమిషానికి 50 బైబిల్స్ అమ్ముడవుతున్నట్లు అంచనా.

➤పూర్వం 96 రకాల కోతులు ఉండేవట. ప్రస్తుతం ఆ సంఖ్య చాలా వరకు తగ్గిపోయింది.

➤ పిల్లులు, కుక్కలు, ఇతర పెంపుడు జంతువులు ఎక్కువగా ఆడవాళ్ల మాటే వింటాయి. ఎందుకంటే ఆడవాళ్ల గొంతులో 'హై పిచ్' ఎక్కువ కాబట్టి.



➤ ఏనుగు దంతం ఒక్కొక్కటీ సుమారు 4కిలోల బరువు ఉంటుంది.

➤ అరవైయ్యేళ్లు వచ్చేసరికి నాలుకపై ఉండే రుచిమొగ్గల్లో సగం నశిస్తాయి.

➤ నీళ్లపై తేలే నగరంగా ప్రసిద్ధి పొందిన వెనిస్(ఇటలీ)లో 400 వారధులున్నాయి.

➤ రెండు కళ్లల్లో ఒకటి పోయినా చూసేశక్తి మునుపటితో పోలిస్తే ఐదోవంతు మాత్రమే సన్నగిల్లుతుంది.

➤ పూర్తిగా పెరిగిన జిరాఫీ నాలుక పొడవు 1.75 అడుగులు ఉంటుంది.




➤ సంవత్సరానికి నాలుగు కోట్ల కార్లు కొత్తగా రోడ్డు మీదకొస్తున్నాయి.

➤ 1997 వరకూ ఐర్లండ్‌లో విడాకులు తీసుకోవడంపై నిషేధం ఉండేది.

➤ కారు ఇంజన్‌ను ఆన్‌లో ఉంచితే నిమిషానికి 45.36 గ్రాముల ఇంధనం ఖర్చవుతుంది.



➤ సంవత్సరానికి 20,000 భూకంపాలు సంభవిస్తున్నాయి. అయితే 19 భూకంపాలకు మాత్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది.



➤ షార్క్ హృదయ స్పందన తరంగాల్ని గుర్తించడం ద్వారా చేపలు దాని రాకను పసిగడతాయి.

➤ నిద్రించేటప్పుడు శరీరంలో జరిగే కొన్ని చర్యల వల్ల ప్రతి ఒక్కరూ 0.3 అంగుళాలు పెరుగుతారు. మళ్లీ తెల్లారేసరికి మామూలు పొడవుకు చేరుకుంటారు.

➤ అంగారక గ్రహం సూర్యుణ్ని చుట్టడానికి పట్టేకాలం 687 రోజులు.

➤ అడుగు తీసి అడుగు వేయడం కష్టమయ్యే మంచులో సైతం ధ్రువపు ఎలుగుబంట్లు గంటకు 25 మైళ్ల వేగంతో పరిగెత్తగలవు.

➤ మగాళ్ల కంటే ఆడవాళ్ల గుండే వేగంగా కొట్టుకుంటుంది.



➤ 90శాతం ఆడసింహాలు అసలు వేటాడవు.

➤ 25శాతం ఎముకలు మనిషి పాదాల్లోనే ఉంటాయి.

➤ ఒక పెన్సిల్‌తో యాభైవేల ఇంగ్లీష్ పదాలు రాయవచ్చుట! లేదా 35 మైళ్ల దూరం గీత గీయవచ్చుట!

➤కోకాకోలా కంపెనీ ట్రక్కులు తిరిగే ఒక రోజు దూరం పది లక్షల కిలో మీటర్లు.







➤ ప్రపంచంలోని వార్తాపత్రికల్లో సగం అమెరికా, కెనడా దేశాల్లోనే ప్రచురితమవుతాయి.

➤ ఏనుగులు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నీటిని కూడా పసిగట్టగలవు.

➤ అన్ని క్షీరదాలు రంగుల్ని గుర్తించలేవు. ఒక్క మనుషులు, గబ్బిలాలు తప్ప.

➤ ఆడ ఎలుగుబంట్లు దాదాపు గుర్రం పరిగెత్తినంత వేగంతో పరుగెత్తగలవు.

YouTube
Broadcast Yourself

➤ యూ ట్యూబ్‌లో ఉన్న వీడియోల్లో 20 శాతం సంగీతానికి సంబంధించినవే.

➤ తేనెటీగ రోజుకు 1500 గుడ్లు పెడుతుంది.

➤ చంద్రుడు, ఫసిఫిక్ మహాసముద్రం ఒకే పరిణామాణంలో ఉంటాయి.

యేసుక్రీస్తుని అనేక నామములతో వర్ణిస్తూ, ఆ నామములకు ఆయనే అర్హులన్న సువార్తను తొలిపేజీలోనే ప్రకటిస్తూ ప్రారంభం నుండి పాఠకులను దేవునిలో బలపరుస్తున్న ఏకైక పేపరు. బైబిలుపై విమర్శనాత్మక ప్రశ్నలు, సందేహాలు లేవనెత్తే ఇస్లాం బోధకులు, క్రైస్తవేతరులకు తగురీతిన సమాధానాలిస్తూ అనగా తిరిగి ప్రశ్నించలేని స్థితి వారికి కల్పిస్తున్న పేపరు. వాక్యాసక్తుల ప్రశ్నలకు ఆశ్చర్యాన్ని కలిగించే... లేఖనమర్మాలను ఆలవోకగా వివరించే పేపరు. దుర్భోధకులెంతటివారైనా వెరువక ఖండించే... పేపరు 'క్రైస్తవనాడు'. గతారేండ్లగా 'క్రైస్తవనాడు'ను ఎరిగిన లక్షలాదిమంది ఇచ్చే సాక్ష్యం.

దేవుని దయ, మనుష్యుల దయతో 6 నుంచి 7వ సంవత్సరంలోకి ప్రవేశింపజేసిన 'దేవునికి స్తోత్రము'.

## గతేడాది ఆగస్టు నుంచి ఈ ఆగస్టు వరకు 'క్రైస్తవనాడు' పేపర్లు


★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
CHRISTAVANAADU
ప్రసన్నుడు

ఆగస్టు & సెప్టెంబర్ 2011 మల్టీ కలర్ 16 పేజీలు


★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
విమోచకుడు

డిసెంబర్ 2011 8 పేజీలు


క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంరక్షకుడు

అక్టోబర్ 2011 8 పేజీలు


క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
వరపుత్రుడు
క్రీస్తు దీవెన పండుగలు

జనవరి 2012 12 పేజీలు


క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
పూజార్హుడు
ఉప ఎన్నికల హోరు

మార్చి 2012 8 పేజీలు


క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
మంచివాడు
క్రీస్తు దీవెన పండుగలు

ఏప్రిల్ 2012 8 పేజీలు


క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంరక్షకుడు
న్యాయస్థానాల నిర్ణయాలు

నవంబర్ & డిసెంబర్ 2011 16 పేజీలు


క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
వరపుత్రుడు

ఫిబ్రవరి 2012 8 పేజీలు


క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
మంచివాడు
UNITED EASTER CELEBRATIONS

ఏప్రిల్ 2012 ఆ ప్రవక్త యేసే.. మొహమ్మద్ కాదన్న ప్రత్యేక పేజీలతో 10 పేజీలు


క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
అభిషిక్తుడు

మే & జూన్ 2012 మల్టీ కలర్ 12 పేజీలు

# ఇట్టి ఘనమైన సేవలో....
# మాకెందరో... సహకారులు

★ **అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గ**

**'మేము మమ్మునుగూర్చి ప్రకటించుకొనుటలేదు' గాని, క్రీస్తుయేసునుగూర్చి ఆయన ప్రభువనియు**

రాష్ట్రంలో క్రైస్తవ పేపర్లలో 'క్రైస్తవనాడు'దో విలక్షణ శైలి. అది ఇంతకు ముందెన్నడూ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'. సంచలనాత్మక రాతలెన్నో కేవ

★ **వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము**

బైబిల్లో వ్రాయబడిన పై దేవుని మాటే మమ్మల్ని అలా నడుపుతోందని సవినయంగా చెబు

ఆ మాటను బట్టే బైబిలుకు భిన్నంగా ఎవరు బోధించినా, వారెంతటి వారైనా వెరువక వార ఉండేట్లు చూచుకుంటున్నాం. అందువల్లే తప్పుడు బోధలు, సిద్ధాంతాల్లో పీకల్లోతు కూరుకు

మేము వాక్యప్రేమికులం. వాక్యాన్ని ఉన్నదున్నట్లు విశదీకరిస్తాం. ఉపమానాలతో వివరిస్తుం బలం, ధైర్యం వాక్యమే అనగా మన ప్రభువైన యేసుక్రీస్తే. ఆ వాక్యాన్ని కలిపి చెరిపేస్తుంటే చూ బైబిలు. అలాగే కుమారుడైన, జీవంగల దేవుడైన యేసుక్రీస్తు చేతిలోపడుట భయంకరమని చ మా ఆరాటం. అందుకే మా పోరాటం. అదే బైబిలు చెప్పిన ఆత్మీయ పోరాటం.

ఈ పరిచర్యకు సహకరించిన, సహకరిస్తున్న వారందరికీ 'క్రైస్తవనాడు' కుటుంబం చెబ కుటుంబ ప్రార్థనల్లో ప్రార్థిసున్నాం. అలాగే మీరూ ప్రార్థించాలని కోరుతున్నాం.

ఇది సువార్తను ప్రచురం చేసే పేపరు. అందుకు సహకరించే వారందరూ ఆశీర్వదించబడతా అనేకమంది పాఠకుల సాక్ష్యాలే మాకో ఆదరణ. వారింకా చెబుతూ.... 'క్రైస్తవనాడు'కు సహకరి తెలిసి పోతుందంటున్నారు. వారికి 'క్రైస్తవనాడు' యెడల ఉన్న నమ్మకాన్ని బట్టి ఈ సందర్భా

★ **సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి. ప్రతి విధమైన కీడునకును దూరముగ**

మనల్ని పరిశుద్ధపరుస్తున్న 'దేవునికి స్తోత్రము'.

# ం! వారందరికీ వందనాలు!!

**ూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. గనుక**
**ం, మమ్మునుగూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.**

క్రైస్తవులెరుగనిదన్న పాఠకుల సాక్ష్యాలే మాకోబలం. 6సంవత్సరాలు పూర్తిచేసుకుని 7వ
లం 'క్రైస్తవనాడు'కే సొంతం.

**ు; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము.**
ుతున్నాం.

ి వారి తప్పుడు బోధల్ని బైబిలును బట్టే ఖండిస్తూ ఇస్తున్నాం. మేమిచ్చిన దాంట్లో సంపూర్ణత
ోయిన వారు బిత్తరపడుతున్నారు. సత్యాన్ని ఖండించలేక కిమ్మనకుండా ఉండిపోతున్నారు.
టాం. 'లోకం'లో తప్పుడు బోధకులెంతటి వారిగా పరిగణింపబడుతున్నా మేం వెరువం. మా
స్తూ ఊరుకునే రోషంలేని వారం కాము. మన తండ్రియైన దేవుడు రోషంగల దేవుడంటుంది
ెబుతుంది. శిక్ష విధించేవారూ ఆయనేనంటుంది. ఎవరూ ఆ శిక్షకు పాత్రులవకూడదన్నదే

ుతోంది మరోసారి వందనాలు. పరిచర్య మరింత విస్తరించేంట్లు, మీ కోసము మేం మా

ారు. ద్వేషించేవారందరూ ఏమౌతారో అపోస్తలులు కార్యములు 5అధ్యాయంలో చూడగలమన్న
ంచిన తర్వాత, సహకరించకముందున్న పరిస్థితిని బేరీజు వేసుకుంటే సుళువుగానే ఎవరికైనా
న మరోసారి వందనాలు చెబుతున్నాం.

**ా ఉండుడి. సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరుచును గాక.**



జూన్ 2012   8 పేజీలు

**★ పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను తన పరిచర్యకు నియమించి నమ్మకమైనవానిగా ఎంచినందుకు నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తుయేసుకు కృతజ్ఞుడనై యున్నాను.**

ఈ వాక్యానికి సాక్ష్యులుగా ఎందరో క్రైస్తవులు మనకు లోకాన కనబడతారు. అందు నన్నుంచి 'క్రైస్తవనాడు' పేపరు ద్వారా తన పరిచర్యలో వాడుకుంటున్న తండ్రియైన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. 'క్రైస్తవనాడు' పేపరును దేవుని వాక్యాన్ని మరింత సుళువుగా నేర్పే మార్గదర్శనిగా తీర్చిదిద్దుతున్న 'దేవునికి స్తోత్రము'. -బ్రదర్ వైకెయార్



జూలై 2012   12 పేజీలు



ఆగస్టు 2012   8 పేజీలు

**చేసింది చేసినట్లు, చేయంది చేయనట్లు తెలుపుతుంది 'క్రైస్తవనాడు'. అందు తనమన తేడాలుండవు. పక్షపాతమేకోశాన ఉండదు. -వైకెయార్**

## క్రైస్తవుల్లో ధనవంతులు ఉండకూడదా?
## ధనం సేవకు, పరలోకరాజ్యానికి ఆటంకమా?
## ప్రార్థన చేస్తే సాతాను పారిపోతాడా?

*(వివరణ త్వరలో...)*

# విదేశీ సొమ్ములో వెర్రిబోధలు?!

**సొమ్ము విదేశీయుల్ది.. సోకు ఈ వెర్రిబోధకుల్ది! నమ్మబుద్ధి కావట్లేదా? అయితే చదవండి...**

విదేశీవెర్రోళ్లు ఏం చెబితే అదే రైటు. అందుక్కారణం? కేవలం వారిచ్చేడబ్బు.
వాళ్లే డబ్బివ్వకపోతే ఇక్కడ వీళ్ల ఖేల్ ఖతం... దుకాణం బంద్ ! *(వచ్చే సంచికలో...)*

## 'క్రైస్తవనాడు' ప్రత్యేకతల్లో కొన్ని...
## అన్నీ బైబిలుకు అనుకూలమే!

**జీవిత చందాలు అడుగుటలేదు :**

'క్రైస్తవనాడు' ఏనాడూ జీవిత చందాలిమ్మని ప్రచురించలేదు. ఇది 'క్రైస్తవనాడు'కే చెల్లింది. అలా అడుగుట బైబిలుకు వ్యతిరేకం కాబట్టి. ఎంత దొరికితే అంత చొప్పున విశ్వాసులనుంచి దండుకోడానికే 'జీవితచందా' ఉపయోగపడుట కడుశోచనీయం. రేపటి గురించి చింతించొద్దని బైబిలంటే ఏకంగా 'జీవితం' మొత్తానికి ఎలా అడగ్గలం?! జీవితమంటే ఎవరిది? చందాకట్టే పాఠకులదా? లేక పత్రికదా? ఆలోచించాలి. జీవితచందా పాఠకులు కట్టేరనుకోండి! ఆ పాఠకులు బ్రతికున్నంత కాలం పత్రిక పంపాలా? ఎన్ని సంవత్సరాలు? ఆ పాఠకులు చనిపోయిన తర్వాత సంగతో? ఆ పాఠకుల ఇంట్లో వారెవరైనా మళ్లీ చందాకట్టాలా? లేక అలా పంపుతూనే ఉంటారా?

పాఠకులు చందా కట్టిన తర్వాత ఆ పత్రికో లేక పేపరో ఎంతకాలం నడుస్తుంది? ఇంతకాలం మీకు పత్రిక పంపగలం అన్న గ్యారంటీ ఆయా పత్రికల వాళ్లు ఇవ్వగలరా? లేక ఇస్తున్నారా?

'జీవితచందాలన్నవి' కేవలం దొరికిన కాడికి దొరికినంత దండుకోడానికే నన్నది 'సత్య'దూరం కాదు. ఇది బైబిల్లో పట్టున్న వారు చెప్పిందే!! పాఠకులందరూ ఇట్టి విషయాలు గమనించాలి. మరి 'క్రైస్తవనాడు' సంగతో? అన్న సందేహానికి ముందే జవాబిచ్చాం. 'జీవితచందా' అడగమని. సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. ఇప్పటికే గతారేండ్లనుంచి ఎందరో 'క్రైస్తవనాడు' చదివే పాఠకులున్నారు. కాబట్టి 'సంవత్సరచందా' మాత్రమే అడుగుతాం. 'క్రైస్తవనాడు' తొలిపేజీ నుంచే 'సువార్త'తో మొదలై తదుపరి పేజీల్లో బైబిల్లోగల అనేక సంగతులను ఆశ్చర్యకర రీతిలో వివరిస్తుంది. 'సువార్త'కు, 'సువార్త సహకారినికి' ఒక సంవత్సరం ముందునుంచే సిద్ధపడాలని బైబిలే ఘంటాపథంగా చెబుతుంది. అందుకే మేం కేవలం సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. వాక్యానికి లోబడే పరిచర్య చేస్తాం. అందుకు 'దేవునికి స్తోత్రం'.

**మీ చందా పంపండని ఏనాడూ అడుగుట లేదు:**

పాఠకులకు ఫోన్ చేసో లేక ఉత్తరమేసో మీ చందా పంపండని 'క్రైస్తవనాడు' ఏనాడూ అడుగలేదు. అందుక్కారణం... క్రైస్తవులను అడగనవసరం లేదు. ఎందుకంటే వారు అడక్కమునుపే ఇచ్చే దేవుని కలిగున్నవారు. అదే మాదిరి చూపుతారు. వారే యేసుకు తమ్ముళ్లు, చెల్లెళ్లు తద్వారా దేవుని పిల్లలు. దేవుని పిల్లలను ఆయన పని చేయుటకు ప్రత్యేకించి అడగక్కర్లేదు. ఆయాచితంగా వచ్చే వాటికై వెంపర్లాడరు. ఉచితంగా ఏదీ తీసుకోరు. తాము పొందిన దానికి తగ్గట్లు ఇస్తారేగాని ఎవరికీ ఋణస్థులు కారు.. కాలేరు!

దేవుని జ్ఞానాన్ని నీ ఆస్తి అంతా ఇచ్చి కొనుక్కోమంటుంది బైబిలు. కాబట్టి 'క్రైస్తవులు' తాము ఆయా పేపర్ల ద్వారా ఎంతగా దేవుని జ్ఞానాన్ని నేర్చుకుంటుంటారో అంతాగా వెల చెల్లిస్తూనే ఉంటారు. అందుకు భిన్నంగా ఉన్న వారు క్రైస్తవులే కారంటుంది బైబిలు. పిసినార్లు (లోభులు) 'క్రైస్తవులే' కారు... కాలేరు అని నిర్ద్వంద్వంగా చెబుతుంది బైబిలు.

**తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లో మరికొన్ని 'సత్యాలు' చదివి ఆచరణలో చూపండి. అప్పుడు దైవాశీర్వాదాలన్నవి వాటంతటవే మీ చెంతకొస్తాయి. - బ్రదర్ వైకెయార్**

# 7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు

(మరిన్ని శుభాకాంక్షలు వచ్చే 'క్రైస్తవనాడు'ల్లో...) - పాఠకులు



ఓ సందర్భంలో బిషప్ ఎం. ఎ. పాల్ ఇలా అన్నారు!

## పరిచర్యకు అర్హతలు

ఆత్మాభిషేకం లేకుండా దేవుని సేవచేయుట అసాధ్యం. Bth, Mth, BD, DD,లతోనే సేవకులుగా మనలేరు. దేవుని ఆత్మాభిషేకము గలవారే దైవసేవను సక్రమంగా జరుపగలరు.



'క్రైస్తవనాడు' పక్షపత్రిక ఏడవ సంవత్సరంలో ప్రవేశించిన సందర్భములో ఇవే మా శుభాకాంక్షలు. ఇంకా ఈ పేపరు ద్వారా అనేకులు దీవించ బడునట్లు ప్రభువైన యేసయ్య 'క్రైస్తవనాడు'ను ఆశీర్వదించి అభివృద్ధి పరచును గాక.

**అపో. యనమల ఐజక్**

**అపొస్తలిక్ ఫేయిత్‌హోమ్ చర్చ్**

**ఎం.వి.పి. విశాఖ.**

## 'సేవ' చేయాలి.. 'సేవ్' కాదు!

దేవుడిచ్చిన దాన్ని సేవలో వాడాలి.. అనేక కుటుంబాల్ని కట్టాలి. దేవునిలో నడపాలి. దేవుని సేవకోసం వచ్చిన సొమ్మును సేవకై వాడక 'సేవ్' చేసుకోరాదు. అలా చేయుట దేవుని మోసగించుటకు ప్రయత్నించుటే. అట్టి ప్రయత్నాలకు కారణం సాతానే. వాడి వలలో ఎవరూ పడరాదు. ఎందుకంటే దేవున్ని ఎవరూ మోగించలేరు. అలా చేసేవారిపై దైవోగ్రత కుమ్మరించబడి వారి కుటుంబం నాశనమౌతుంది. ఇప్పటికే అలా ఎందరో నశించి'పోయారు'! ఇకపై ఎవరూ అట్టి కోవలో చేరకూడదన్నదే మా అభిలాష. - బ్రదర్ వైకెయార్

# నిజమైన స్వాతంత్ర్యము

**-పాస్టర్. పి.సుగుణ రావు** ఆరిలోవకోలని, విశాఖ.

**మ**నకు స్వాతంత్ర్యము వచ్చి 65 సంవత్సరములు గడిచాయి. బ్రిటీషు వారి దాసత్వము నుండి విడిపించబడుటకు ఎన్నో ఉద్యమాలు. ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణములను బలిగొనవలసివచ్చినది. చివరకు బ్రిటీషువారు భారతదేశముపై తమ అధికారమును వదలుకొని వెళ్లిపోయినారు. మనకు స్వాతంత్ర్యము కలిగినది. రాజకీయముగాను, మతపరముగాను, స్వాతంత్రము కల్గి భారతదేశ పౌరులముగా కుల, మత భేదములు లేకుండా జీవించకల్గుచున్నాము. కాని నిజమైన స్వాతంత్ర్యము అనునది మనమింకా పొందకపోవుట బహుశోచనీయము. అదేమిటో శ్రద్ధగా చదివి సత్యమును గ్రహించెదరని ఆశించుచున్నాను.


మన జాతిపిత గాంధీగారు ఒక చక్కని మాటపల్కినారు. 'ఒక స్త్రీ మధ్య రాత్రివేళ ఒంటరిగా రోడ్డుపై నడవగలిగితే అదే నిజమైన స్వాతంత్ర్యము' అని చెప్పినారు. గాంధీగారు చెప్పిన మాటకు ఇప్పటి పరిస్థితులు చాలా భిన్నముగా కనబడుచున్నవి. ఒక స్త్రీ మధ్యరాత్రి రోడ్డుపై నడవగల్గిన స్థితి కాదుగాని పట్టపగలు నడవడం కష్టతరమైంది. చెయిన్ స్నాజింగ్‌లు, హత్యలు, అత్యాచారములు, ఏసిడ్ దాడులు, కిడ్నాప్‌లు, దోపిడీలు జరుగుట చూచుచున్నాము. ప్రయాణికులకు రైళ్లలోను, బస్సులలోను, ఎ.టి.యమ్.ల వద్దను, రోడ్లమీదను స్త్రీ, పురుష బేధము లేకుండా దోపిడీలకు గురౌతున్నారు. లంచము, అవినీతి, అక్రమ సంపాదన అనునవి అందరిలోను గూడుకట్టుకొని సుఖనివాసము చేయుచున్నవి. ఇవన్నియు దేవుని దృష్టిలో పాపములుగా ఎంచబడుచున్నవి. ఆదిమానవుడే దేవుని ఆజ్ఞను అతిక్రమించి పాపముచేసినాడు. అతని సంతానమైన మానవజాతియంతయు పాపులుగా ఎంచబడినారు. కుల, మత, దేశ, బాష బేధము లేకుండా ప్రపంచ ప్రజలందర్కి పాపము అంటువ్యాదివలే సంక్రమించినది. అందుచేత బైబిల్‌నందు ఈ విధముగా వ్రాయబడినది; **ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. రోమా3:23.** మానవులందరు ఈ లోకమును విడిచిన పిదప తన మహిమగల పరలోకములో యుండవలెనని దేవుడు కోరినాడు గాని పాపమువలన ఆ స్థలమును పోగొట్లుకున్నాడు. దేవుడు మన కొరకు ఏర్పరచిన స్థలము చాలా పరిశుద్ధమైన మహిమగలది. పాపులు అచ్చటికి చేరలేరు. మరెక్కడికి వెళతారు? ఆది మానవులను దేవుడిచ్చిన ఆజ్ఞను అతిక్రమింపచేసినవాడు సాతానుడు. దేవుని మాటకు లోపడకుండా సాతాను మాటకు లోబడి పాపులుగా తీర్పబడినారు. ఆ సాతానుకు దేవుడు ఒక స్థలాన్ని నిర్ణయించినాడు. దానినే నరకము అంటారు.

(9 లో)

# Bits for You

- ➤ 'ద లైట్ ఆఫ్ ఏషియా'గా 'గౌతమ బుద్ధుడు' గుర్తింపు పొందినారు.
- ➤ శక యుగం 'క్రీ.శ.78'లో ప్రారంభమైంది.
- ➤ భారత్‌కు వచ్చిన తొలి యూరోపియన్లు 'పోర్చుగీసు'వారు.
- ➤ నియోలిథిక్ యుగం (నూతన రాతియుగం)లో భారతదేశంలోని ప్రజలకు తెలిసిన ఏకైక లోహం 'రాగి'.
- ➤ సముద్రాల లోతును కొలిచే సాధనంగా 'ఫాథోమీటర్'ను ఉపయోగిస్తారు.
- ➤ మానవ శరీరంలో అతిచిన్న ఎముక 'చెవి' భాగంలో ఉంటుంది.
- ➤ భారతదేశంలో '9' రాష్ట్రాలు సముద్రతీరాన్ని కలిగి ఉన్నాయి.
- ➤ 'ల్యాండ్ ఆఫ్ థౌజెండ్ లేక్స్'గా 'ఫిన్‌ల్యాండ్'ని పిలుస్తారు.
- ➤ ప్రపంచంలో బంగారాన్ని అధికంగా ఉత్పత్తి చేసే దేశం 'దక్షిణాఫ్రికా'
- ➤ ప్రపంచంలో అతి చిన్న దేశం వాటికన్ సిటీ 'ఐరోపా' ఖండంలో ఉంది.
- ➤ చైనా, భారత్ తర్వాత ప్రపంచంలో అధిక జనాభా ఉన్న దేశం 'అమెరికా'.
- ➤ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తి 'నారా చంద్రబాబునాయుడు'
- ➤ 'లేడీ విత్ ద ల్యాంప్'గా 'ఫ్లోరెన్స్ నైటింగేల్' పేరుపొందారు.
- ➤ 'కాస్మాలజీ' 'విశ్వానికి' సంబంధించిన అధ్యాయనం.
- ➤ ఒలింపిక్ క్రీడలను తొలిసారిగా 'క్రీ.పూ.776'లో నిర్వహించారు.
- ➤ పౌరులను మొదటి పాఠశాలగా 'కుటుంబాన్ని' పరిగణిస్తారు.
- ➤ మానవుడు నిప్పు వాడకాన్ని 'మధ్య శిలాయుగం'లో కనుక్కున్నాడు.

## 7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు హృదయపూర్వక అభినందనలు



**బ్రదర్ చంద్రశేఖర్ దంపతులు,**

**చర్చ్ ఆఫ్ క్రైస్ట్, మురళీనగర్, విశాఖ.**

## దేవుడు కుటుంబాలకే దేవుడు. కట్టడాలకు కాదు!

నీ కట్టడాలను నీవెంతగా ప్రేమిస్తావో అంతకు మించిన ప్రేమ ఆయనచే నిర్మితమైన మన శరీరంపై ఆయనకుంటుంది. కాబట్టి ఆయన మన శరీరాన్ని రక్షించగలరు.. రక్షిస్తారు.. రక్షిస్తూనే ఉన్నారు. దాన్ని నిలబెట్టుకోవాలన్నా, కాపాడుకోవాలన్నా ఆయన ఉగ్రత రాకుండా చూచుకోవాలి. అందుకు చేయాల్సింది చాలా సుళువే. ఈ శరీరంతో ఆయన వల్ల ఇవ్వబడింది ఆయన కోసం అక్కరలు గల అనేకుల కోసం ఖర్చు చేయడమే. దేవుని ప్రేమించు వారికిది చాలా సుళువు. కానీ లోకాన్ని ప్రేమించు వారికి బహుకష్టం. ఇట్టి వారే తమకివ్వబడినవి అనుభవించక అర్థాంతరంగా లోకాన్ని వీడుతారు. అందుక్కారణం వారికి దైవరక్షణ, శిక్షణ లేకుండుటేనన్నది బైబిలు చదివి గ్రహించేవారికి, ధ్యానించేవారూ ఇట్టే గ్రహించగలరు. ఇందుకు సంబంధించినట్లుండే మాటను ఓ తెలుగు సినిమాలో చూడగలం. సినిమాలని మనలో అనేకులు అవహేళన చేస్తూ తీసిపారేస్తుంటారు. వీళ్లన్నదే నిజమైతే సినిమావాళ్లకున్నపాటి అవగాహన దైవజ్ఞానం బోధిస్తున్నాన్న అనేకులకు ఉండకపోవుట కడుశోచనీయం. సినిమాలోనున్న ఆ మాటేంటో చదవండి...

**దేవుడు మనుష్యుల్ని ప్రేమించడానికి, వస్తువుల్ని వాడుకోడానికి సృష్టించాడు. కానీ మనుష్యులు వస్తువుల్ని ప్రేమిస్తున్నారు. మనుష్యుల్ని వాడుకుంటున్నారు.**

'పిల్లజమిందార్' చిత్రంలో నటుడు అవసరాల శ్రీనివాస్ చెప్పిన ఈ మాట ఎంతో ఆలోచింపజేస్తుంది కదా! మరి దేవుని జ్ఞానమైన బైబిలు ఇంకెంత ఆలోచింపజేస్తుందో గ్రహించాలి. అందుకే మా ఈ వివరణ. - బ్రదర్ వై. కనకరాజు.

# 7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు

(మరిన్ని శుభాకాంక్షలు వచ్చే 'క్రైస్తవనాడు'ల్లో...) - పాఠకులు

'క్రైస్తవనాడు' క్రీస్తుకు క్రైస్తవునికి ఉండాలి ఎప్పుడు వారధిగా. క్రైస్తవునికి నిత్యసారధిగా. క్రైస్తవ జీవితానికి ఒక అద్దంలా. అన్యుల ఆత్మీయ అంధత్వాన్ని తొలగించే ఆత్మ దీపంలా. నీతి సూర్యుడైన క్రీస్తు నాధుని కిరణంలా. తెలుగు క్రైస్తవ జీవితంలో నిత్యము ప్రకాశిస్తూ ఉండాలని ఆశిస్తున్నాం. బ్రదర్ కనకరాజుగారి ప్రయత్నానికి క్రీస్తు ప్రభుని నిత్యకృప మెండుగా దండిగా ఉండాలని, కృపవెంబడి కృపను పొందుచు 'క్రైస్తవనాడు' క్రైస్తవలోకానికి దీవెనకరమైన పేపరుగా దినదిన ప్రవర్ధమానమై విలసిల్లాలని మనసారా ప్రార్థిస్తూ.. 7వ, సంవత్సరములో ప్రవేశిస్తున్న సందర్భంగా అందిస్తుంది 'ఆర్మీ ఆఫ్ ది లార్డ్ మినిస్ట్రీస్ హోలిచర్చ్' నమస్సుమాంజులులు - ఆమెన్.

**ప్రభువు కృప, ఆత్మ, నిత్యము 'క్రైస్తవనాడు' పేపరుకు తోడుగా ఉండును గాక! - ఆమెన్.**

7వ సంవత్సరములో 'క్రైస్తవనాడు' పేపరుకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు



పాస్టర్ జి.అరుణ్ పాల్ దంపతులు, విశాఖపట్నం.

## శుభాభినందనలు



7వ, సంవత్సరములో ప్రవేశిస్తున్న 'క్రైస్తవనాడు' పేపరును క్రైస్తవ లోకానికి ఆశీర్వాదకరంగా ప్రభువు నడిపించిన రీతిని బట్టి దేవునికి మహిమ చెల్లిస్తున్నాం. రానున్న కాలంలో 'క్రైస్తవనాడు' ఇంకా దీవెనకరంగా అనేకులను బలపరచేదిగా ఉండాలని ఆశిస్తూ....

రెవ. డా. డి. జాన్ సమర్పణరాజు,
యెరుషలేము ప్రార్థనా మందిరం,
బుచ్చిరాజుపాలెం, విశాఖ.

# నిజమైన స్వాతంత్ర్యము

*(10 వ పేజీ తరువాయి...)*

అది అగ్నిగంధకములతో మండుచున్న గుండము. ఇప్పటికిని మానవులు సాతాను చెప్పినదే వింటున్నారుగాని దేవుడు చెప్పిన మాటలను పెడచెవిన పెడుతున్నారు. వ్యభిచారము, నరహత్యలు, దొంగతనములు అబద్దములు, త్రాగుడు మొదలగు అసహ్యమైన కార్యములన్నియు సాతాను ప్రేరేపించినవే. వీటన్నిటిని చేయువారు నరకమును తప్పించుకొనలేరు అని దేవుని వాక్యము చెప్పుచున్నది. ప్రకటన21:8 పాపముచేయు ప్రతివాడు పాపమునకు దాసుడు అని ప్రభువైన యేసుక్రీస్తు చెప్పినారు, యోహాను8:34. ఈ పాపములనుండి మానవులు విడుదల పొందుటయే నిజమైన స్వాతంత్ర్యము. మానవుల ఆత్మలకు నిజమైన స్వాతంత్ర్యము ఏలాగు దొరుకుతుంది? మత మార్పిడి వల్లనా, దానధర్మములు, పూజలు, మంచి పనులు చేస్తే దొరుకుతుందా? అదేమి కాదు. దేవుడు మనలందరిని ప్రేమించినాడు. మనము నరకములో యుగయుగములు శిక్ష అనుభవించుట ఆయనకిష్టములేదు. మానవులందరూ పాపములనుండి విడుదలపొంది ఆత్మస్వాతంత్ర్యాన్ని పొంది పరలోకములో యుండాలని కోరుతున్నాడు. అందుకే ఆయన ప్రియకుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపినాడు. యోహాను3:16. ఆయన పరిశుద్ధుడు అనగా పాపములేనివాడు. మానవులందరి పాపముల శిక్షను సిలువలో అనుభవించి మనకొరకు చనిపోయి ఆయన చెప్పిన విధముగా సమాధిని, మరణమును జయించి తిరిగిలేచినాడు. బ్రిటీష్‌వారి దాసత్వమునుండి విడుదలపొందుటకు ఎందరో ప్రాణములను అర్పించినారు. పాపదాసత్వమునుండి విడుదల పొందుటకు ప్రభువైన యేసుక్రీస్తు ఒక్కడే మానవులందరి కొరకై మరణించి మరలలేచినాడు. దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపర్చుచున్నాడు; **ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులుగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము. రోమా5:8,9. నమ్మువారు ఆయన కృపద్వారా రక్షింపబడుదురు. రోమా3:24. సత్యము మిమ్మును పవిత్రులనుగా చేయును.యోహాను8:32.**

ప్రియచదువరీ! నిజమైన స్వాతంత్ర్యమును నీవింకను పొందకుండాయుంటే ఈ క్షణమే మోకరించి నీ పాపములగురించి పశ్చాత్తాపపడుము. నీ పాపములన్నిటిని ఒప్పుకొని వదిలివేయుము. ప్రభువైన యేసుక్రీస్తు నిన్ను క్షమించి నీతిమంతునిగా తీర్చి పరలోకంలో నీకు స్థలమునిస్తాడు. రాబోవు తీర్పునుండి, నరకమునుండి రక్షింపబడగలవు. ఇప్పుడే క్రీస్తును నీ హృదయములో చేర్చుకొనుము. ఈ లోకమునకు దేవుని తీర్పు త్వరలో రాబోవుచున్నది. నశించడానికి సిద్దముగా యున్నది. ఈ లోక ప్రజలందరూ 7సం॥లు మహాశ్రమలకు గురౌతారు. ఈ శ్రమ కాలము ప్రారంభముకాకమునుపే ప్రభువైన యేసుక్రీస్తు తన సంఘమును పరలోకమునకు తీసుకొనివెళ్తారు. కాబట్టి త్వరగా ప్రభునందు విశ్వాసముంచి. బాప్తిస్మము పొంది ఆయా సంఘములో చేర్చబడవలెనని మనవి చేయుచున్నాను. యేసుక్రీస్తు తన మరణపునరుద్ధానముల ద్వారా మన కొరకు పరలోకమునకు మార్గమును ఏర్పర్చినాడు. అందుకే ఆయన చెప్పినాడు; **నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్పయెవరును తండ్రియొద్దకు (పరలోకమును)రాడు. యోహాను14:6.** యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చి మతమును స్థాపించలేదు గాని పరలోకమునకు మార్గమును ఏర్పరచినాడు. ఆయన మార్గములో నడిచిన యెడల పరలోకమునకు చేరగలము. మతము మానవుడు ఏర్పరచినది. మార్గము దేవుడేర్పరచినది. ఇది వరకే మీరు రక్షింపబడి మరల పాపములో జీవిస్తున్నయెడల ఇప్పుడే మేల్కొని మారుమనస్సు పొందండి. లేనియెడల సంఘము ఎత్తబడే సమయంలో మీరు విడిచి పెట్టబడతారు. మహాశ్రమలకు గురౌతారు. మీరు దేవుని కృపలో సమృద్ధిగా పాలుపొందవలెనని కోరుచున్నాను. సందేహములున్న యెడల నన్ను సంప్రదించగలరు.

లోకోక్తి : జాగ్రత్త లేని జీవితం ప్రహరీ గోడలేని ఇల్లులాంటిది. దొంగభయం, శత్రుభయం ఎప్పుడూ ఉంటాయి. - సెక్కర్

# దేవుని ప్రేమ మనలో...?!

★ రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెననునదియే.



బ్రదర్ వై. ధనరాజు (ఎడిటర్ చిన్న కుమారుడు)

పై వాక్యము దేవుని ఆజ్ఞల్లో రెండోది. అది మన 'లో' ఉండాలి.. నిండాలి. మొదటిది దేవుని ప్రేమించాలి. యేసుక్రీస్తు మానవాళికి తెలిపిన గొప్ప ఆజ్ఞల్లో రెండోదే మనల్ని మనం ఎంతగా ప్రేమించుకుంటామో అంతగా పొరుగువానిని ప్రేమించాలన్నది. ఇది కేవలం బైబిలు చదివిన వారికి మాత్రమే గోచరమౌతుంది. అంటే క్రైస్తవులమైన మనకు మాత్రమే చెందుతుందన్నది గమనించాలి. మనం ఆ వాక్యాన్ని మన బ్రతుకులో చూపగలిగితే చాలు. ప్రపంచం మనలో క్రీస్తుని చూస్తుంది. ఈ ఆజ్ఞ చూడ్డానికి ఎంతో సుళువుగానే ఉన్నట్లు కన్పడుతుంది. కాని ఆచరించుటకు ప్రయత్నించినప్పటి నుంచే అదెంత కష్టమైనదో అవగాహనలోకొస్తుంది.

ప్రపంచం యావత్తూ యాంత్రిక జీవనంలో కొట్టుమిట్టాడుతోంది. ప్రతివారి జీవితం బిజీ బిజీ. ఏ నిమిషం కూడా వృధాకాకూడదన్నట్లు ప్రతి వారూ ఉరుకులు పరుగులతో జీవితం గడుపుటకే ఇష్టపడుతున్నట్లు నేటి సమాజాన్ని చూస్తే తెలుస్తుంది. దేవుని ఎరిగిన క్రైస్తవ కుటుంబాల్లో అనేకం అందుకు భిన్నంగా లేవు. ఇది శోచనీయం. ప్రొద్దున్న ఓ ప్రార్థన, బైబిలు పఠనం. వీలుంటే మధ్యాహ్నం మరో ప్రార్థన. రాత్రి అవసరమనిపిస్తే బైబిలు పఠనం, ప్రార్థన తప్పని సరి. ఎందుకంటే మరి ప్రొద్దున్న లోకాన్ని చూడాలిగా. ఇలా ఎవరో ఏదో చెప్పి బలవంతంగా నడిపినట్లు అనేక క్రైస్తవ కుటుంబాలుంటున్నాయి.

తమను గూర్చి తాము ఆలోచిస్తూ, నిరంతరాయంగా 'లోకంలో' శ్రమిస్తూ, కష్టాలొస్తే ప్రభువుని గుర్తుంచుకొనే కుటుంబాలే ఎక్కువని వింటున్నాం. కష్టాలు రాకున్నా వ్యాపార ఉద్యోగాల్లో మేలు ఒనగూడితే ప్రభువుకో కొంత కేటాయించు వారూ లేకపోలేదు. ఇంతగా తమను తాము ప్రేమించుకుంటున్న వారు చెప్పగలరా.. తమ పొరుగువారిని తమలాగే ప్రేమిస్తున్నామని. యేసు చెప్పిన మాట క్రైస్తవులే ఖాతరు చెయ్యకపోతే ఇతరులు మనమాటలెందుకు వినాలి? మనం ప్రకటించు యేసుని ఎందుకు నమ్మాలి? దేవుని ప్రేమించుట అంటే ఆయన ఆజ్ఞలను గైకొనుటన్నది బైబిలు ఘంటాపథంగా చెబుతుంది. ముఖ్యమైన రెండో ఆజ్ఞే పాటించని వారు క్రైస్తవులెట్లవగలరు? ఆలోచించాలి!

*(పాఠకులకొరకు మరోసారి ఇచ్చాం. మరికొంత వచ్చే పేపర్లో...)*

**దేవుని గూర్చి బైబిలు ద్వారా కొత్త కొత్త విషయాలు మీకు తెలుస్తున్నాయా? మీకు వ్రాయాలనుందా? వ్రాయలేక పోతున్నారా? అయితే ఆ తలంపులను, సంగతులను మాకు క్లుప్తంగా వ్రాయండి. దాన్ని మేము విస్తరించి ఓ శీర్షికగా మీ పేరు, ఫోటోతోనే ఉచితంగా ప్రచురిస్తాం. 'క్రైస్తవనాడు' పాఠకులైన మీ కోసం ఇస్తున్న సదవకాశమిది. రండి! మీరూ రచయితలై దేవుని మరింతగా మహిమపర్చండి. పై శీర్షిక అలానే వ్రాయబడింది.**

# 7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు

(మరిన్ని శుభాకాంక్షలు వచ్చే 'క్రైస్తవనాడు'ల్లో...) - పాఠకులు

# అకారాది వాడుక శబ్దార్థాలు



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల, చీపురుపల్లి

| బైబిల్ పదము | అర్థము |
|---|---|
| అబ్రహాము (ఆది కాం. 17:5) | సమూహమునకు తండ్రి |
| ఆదాము (ఆది కాం. 2:9) | ఎర్రని |
| ఇశ్రాయేలు (ఆది కాం. 32:28) | దేవుని బంటు |
| ఈజరు (సంఖ్యా 26:29) | సహాయము |
| ఉజ్జీయా (1దిన వృ. 11:44) | యెహోవాయే నా బలము |
| ఊజు (యోబు 1:1) | స్థిరము |
| ఋణము (కొలస్సీ 2:13-15, రోమా 1:14) | అప్పు; ఆజ్ఞలను, విధులను మీరుట |
| ఎలీషా (1రాజులు 19:16) | దేవుడే రక్షణయైన వాడు |
| ఏలీయా (1రాజులు 17:1) | యెహోవా నా దేవుడు |
| ఐనోను (యోహాను 3:23) | ఊటలు |
| ఒత్నీయేలు (యెహో. 15:17) | దేవుని శక్తి మంతుడు |
| ఓబద్యా (ఓబ. 1వ.) | దేవుని ఆరాధించువాడు |
| ఔగుస్తు (లూకా 2:1) | పూజనీయుడు |
| అంద్రెయ (మత్తయి 10:2) | పౌరుషము గలవాడు |
| కనాను (ఆది కాం. 9:18) | పల్లమైన ప్రదేశము |
| ఖజానా దారుడు (ఎజ్రా 1:8;7:21,రోమా16:23) | ధనాగారమంతటిపై అధిపతి/ గృహనిర్వాహకుడు |
| గబ్రియేలు (దానియేలు 8: 16) | దేవుని మనిషి |
| ఘనత వహించిన (లూకా 1:1) | గౌరవనీయులగు |
| జ్ఞాని (దానియేలు 2:12-14) | దైవజ్ఞానమునభ్యసించిన విద్వాంసుడు |
| చతుష్టయము (అపో.కా. 12:4) | ఖైదీలను కాచియుండు నలుగురు రాణువ వారి గుంపు |
| చలువరాయి (1దిన వృ. 29:2) | ఒక తరహా సున్నపురాయి |
| జక్కయ్య (లూకా 19:1-10) | పవిత్రుడు |
| టల్మోను (1దిన వృ. 9:17) | బాధింపబడువారు |
| తబితా (అపో.కా. 9:36) | జింక |
| థెయొఫిల (లూకా 1:1) | దేవ ప్రియుడు |
| దర్యావేషు (దానియేలు 5:31) | రాజు |
| ధన్యవాక్యములు (మత్త 5:3-12,లూకా 6:20-23) | దీవెన వచనములు |
| నతనయేలు (యోహాను 1:45) | దేవుని బహుమానము |
| పనూయేలు (లూకా 2:36) | దేవుని సముఖము, దేవుని దర్శనము |
| ఫరో (2రాజులు 23:29; యిర్మీ 44:30) | మహా వంశము |
| బర్నబా (అపో.కా. 4:36) | హెచ్చరిక చేయువాడు |
| భయభక్తులు (మత్త 10:28; లూకా 1:50..) | దేవునికి భయపడుట |
| మరియ (మత్తయి 1:16) | తిరుగుబాటు |
| యరోబాము (2రాజులు 13:13) | జనులు విస్తరింతురు |
| రబ్బీ (మత్తయి 23:7) | బోధకుడు |
| లాజరు (లూకా 16:20) | దేవుడు సహాయము చేయువాడు |
| వందనముల (రోమా 16:16) | సుభములు (సలాము) |
| సమూయేలు (1సమూ. 1:20) | దేవుడు ఆలకించెను |
| శారా (ఆది కాం. 17:15) | రాణి |
| షద్దాయి (సంఖ్యా 1:6) | సర్వశక్తి గల |
| హవ్వ (ఆది కాం. 3:20) | జీవము |
| క్షమాపణ (కీర్తనలు 32:1; 78:3) | ప్రాయశ్చిత్తము నొందుట |

లోకోక్తి : ఇతరుల విషయాలపట్ల ఆసక్తి చూపిస్తే మన విషయంలో ఆసక్తత పెరుగుతుంది.

## 7వ, సప్త వార్షికోత్సవ శుభాశీస్సులు



ఆధ్యాత్మిక సందేశాలతో సమాజ అభివృద్ధిలో మేల్కొలుపు ప్రభోధాలతో, సప్త సంవత్సరాల మహోత్సవాన్ని జరుపు కొంటున్న శుభతరుణంలో 'క్రైస్తవనాడు' పేపరు వ్యవస్థాపక అధినేత క్రైస్తవ సాహితీ కృషీవరులు బ్రదర్ వై. కనకరాజు, వారి సతీమణి సిస్టర్ మంగమ్మ గారికి మరియు వారి సహచరులు, సంపాదక వర్గానికి శుభాభినందనలు తెలియజేస్తున్నాము. ఈ పేపరు పరిచర్య కృపనుండి మహాకృపకు వర్ధిల్లాలని, ఆంధ్రక్రైస్తవ లోకానికి ఆశీర్వాదకరంగా మరింత భాసిల్లాలని దేవదేవుని ప్రార్థిస్తూ... అభినందిస్తున్నా.

**రెవ. జి. ఐజియా**
సీనియర్ సంఘకాపరి, CBM చర్చ్ హిస్టోరియన్, QMB చర్చి, విశాఖపట్నం.

## 7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు హార్ధిక అభినందనలు



పాస్టర్ శివ లాజరస్

విశాఖజిల్లా తాళ్లపాలెం జం॥ నుంచి మాకవరపాలెం వరకు పాస్టర్ శివ లాజరస్, వారి సంఘస్థులు సువార్త జరిపారు. ఈ సువార్త పరిచర్యలో పాల్గొన్నవారు ఆయా ప్రాంత ప్రజలు తమనెంతో ఆదరణగా చూచారని చెప్పారు. కొందరు తమను పిలిచి ప్రార్ధనలు చేయించుకున్నారని చెప్పారు. రాబోవు దినాల్లో కూడా తామిలాగే మరనేక ప్రాంతాల్లో సువార్త చేయాలన్న ఆకాంక్ష కలిగియున్నామని ఎంతో సంతోషంతో తెలిపారు. ఆ చిత్రాలే ఇవి... ▼





# 7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు

(మరిన్ని శుభాకాంక్షలు వచ్చే 'క్రైస్తవనాడు'ల్లో...) - పాఠకులు

## హృదయ పూర్వక అభినందనలు

దేవుని కృపవలన గత 6 సం॥రాలుగా 'క్రైస్తవనాడు' అను ఆధ్యాత్మిక పత్రిక క్రైస్తవ లోకానికి ఎంతో ఆశీర్వాదకరముగా వున్నందుకు ప్రభువుకు స్తోత్రము చెల్లిస్తున్నాము. ఇన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఈ పత్రిక 7వ వసంతములోనికి ప్రవేశిస్తున్న శుభసందర్భంలో వారికి ఇవే మా హృదయపూర్వక అభినందనలు. దేవుడు ఈ పత్రికను మరియు సిబ్బందిని బహుగా దీవించాలని, రాబోవు దినములలో అనేకులకు మరింత ఆశీర్వాదముగా వుండాలని ఆశిస్తూ ప్రార్థిస్తున్నాము.

**బ్రదర్ ఎస్. పరమానందం, బేతేస్థ మినిస్ట్రీస్, విశాఖపట్నం.**


పాస్టర్ ఎస్. పరమానందం


బ్రదర్ ఎలీషా ఆనంద్


బ్రదర్ సామ్యూల్ ఆనంద్

నజరేయుడైన యేసుక్రీస్తు పరిశుద్ధ నామమున 'క్రైస్తవనాడు' పేపరు 7వ సంవత్సరములోనికి అడుగిడిన శుభసందర్భంలో అభినందనలు. ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు గారికి వందనములు. దేవుని ప్రజలపట్ల, సంఘముపట్ల, దైవజనులపట్ల మీకున్న మంచి మనస్సునుబట్టి మీ కుటుంబమును దేవుడు దీవించునుగాక. ఏడు అను సంఖ్య సంపూర్ణత కనుపరచును.

7-విశ్రాంతి దినము

7-యేసు పలికిన మాటలు

7-గంపలు

సంపూర్ణత, పరిపూర్ణత, పరిశుద్ధత దేవుడు మీకు మరింత అనుగ్రహించునుగాక.



**Airport Baptist Church**

Rev. Dr. K.David Victor (Pastor)
Rev. A. Vijay Vardhi (Pastor)
President -D. Prabhu Das
Secratary - M.P. Solomon Raju
Treasurer - Ch. Kutumba Rao
Vice - President - M.V. Rao
Vice - Secretary - B.W. Simon
Vice - Treasurer - Ch. Ananda Rao



## శుభాకాంక్షలు

క్రైస్తవలోకానికి ప్రీతికరమైన క్రైస్తవనాడు' పక్షపత్రిక 7వ, సం॥లో అడుగుపెడుతున్న శుభసందర్భంగా యాజమాన్యానికి మరియు సిబ్బందికి మా శుభాకాంక్షలు. ఈ పేపరు రానున్న రోజుల్లో బహుగా దీవించబడి విస్తరించబడును గాక!

**రెవ. ఎస్.వి.పి.డి. ప్రభాకర్**
ప్రెసిడెంట్, భీమిలి నియోజకవర్గ పాస్టర్ల సంఘం.

## సరిచేసుకోవాలి!

బైబిల్లో గల వాక్యాల భావము తాము అంతకు ముందు ఎరిగినది తప్పని తర్వాతి కాలంలో తెలిస్తే సరిచేసుకోవాలి. అంతేగాని లోకాతిశయంతో విశ్వాసుల్లో చులకనైపోతామని సమర్థించుకొనేవారు ఎప్పటికీ క్రైస్తవులు కారు.. కాలేరు.

- బ్రదర్ వైకెయార్

# చిన్నపిల్లలు- దేవునిప్రేమ

**-పల్లి ఇమ్మానుయేలు** (చీఫ్ మేనేజరు,ఎస్.బి.ఐ, విశాఖపట్నం).

**అప్పుడు ఆయన వారిమీద చేతులుంచి ప్రార్థన చేయవలెనని కొందరు చిన్నపిల్లలను ఆయనయొద్దకు తీసుకొని వచ్చిరి. ఆయన శిష్యులు, తీసుకొని వచ్చిన వారిని గద్దింపగా యేసు- చిన్నపిల్లలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి; పరలోకరాజ్యము ఈలాటివారిదని వారితో చెప్పి వారిమీద చేతులుంచి, అక్కడనుంచి లేచిపోయెను. (మత్తయి19:13).**

పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే ఏం చేయాలి? మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇవ్వాలి. మరి వారి మనస్సు వికసించాలంటే? మెదడు చురుగ్గా ఉండాలంటే ఏం చేయాలి? భక్తి భావాన్ని బాల్యంనుంచీ వారికి అలవరచాలి. అది ఇంట్లోనే కాదు చర్చిలో జరిగే సండేస్కూల్లో కూడా చేయాలి.

ఎందుకంటే ఈ ప్రపంచం యావత్తు ఒకే మూలంపై ఆధారపడి ఉంది. ఆ మూలమే దేవుడు. దేవుడున్నాడు అనే భావన పిల్లలకే కాదు, పెద్దలకు కొండంత బలానిస్తుంది. అందుకే కుటుంబ ప్రార్థనలోను, సండేస్కూల్లోను పిల్లలచేత ప్రార్థనచేయించాలి.

తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటి నుంచే అలవరచవలసిన మంచి లక్షణాలలో భక్తి ఒకటి నిద్రలేవగానే మోకాళ్లుని దేవునికి ప్రార్థించడం చేస్తే వారితో పాపభీతి, పశ్చాత్తాపం, నీతి, నిజాయితీ, సుశిక్షణ ఏకాగ్రత అలవాటవుతాయి. పిల్లలకు అలవాటు చేయవలసిన మంచి లక్షణాలతో ఇటీవల ప్రార్థనకూడా ఒక అంశంగా భావిస్తున్నారు మనస్తత్వవేత్తలు. పిల్లలకు క్లాసులో చేయించే క్లాస్ వర్కు ఇంటివద్ద చేయించే హోమ్‌వర్కు వారికి భారంగా ఉండకుండా ఉండాలంటే రోజూ కొద్దిసేపు ప్రార్థన చేయడం మంచిదని వారు సూచిస్తున్నారు. ఏదైనా తప్పు చేస్తున్నప్పుడు దేవుడు దానిని చూస్తున్నాడనే భావనలో ఆ తప్పు చేయకుండా ఉంటారు. అదే విధంగా మానవసేవే మాధవసేవ అనే భావనను పిల్లల్లో చిన్నతనం నుంచే నాటుకునేలా చేయాలి. ఫలితంగా సాటివారు ఏదైనా ఆపదలోనున్నప్పుడు వారికి చేతనైన సాయం చేయడాన్ని అలవరచుకుంటారు. అలా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అంటే దేవునికి సేవచేసినట్లేనన్న నమ్మకం కలిగించాలి.

రోజూ కాసేపు ప్రార్థన చేయడంవలన వారిలో ఏకాగ్రత క్రమశిక్షణ, సమయపాలన, శుచి, శుభ్రత వంటి మంచి లక్షణాలు అలవడతాయి. పిల్లల మనస్సు అద్దంలాంటిది. మనం ఏది చేస్తామో దానిని పిల్లలు అనుకరిస్తారు. అందువల్ల తల్లిదండ్రులుగా ముందు మనం మంచి అలవాట్లును నేర్చుకొని వాటిని ఆచరిస్తుంటే పిల్లలు వాటినే అనుకరిస్తారు.

క్రమ పద్ధతిలో చేసిన ప్రార్థనవల్ల ధారణశక్తి అంటే మెమొరీ పవర్ పెరుగుతుంది. ప్రార్థన తరువాత పాడే పాటలలోని శబ్దతరంగాలు పాజిటివ్ ఎనర్జీస్ పిల్లల మెదడున చేరి వారితో అనుకూల దృక్పథం ఏర్పడుతుంది. అన్నిటికన్నా ముఖ్యం ప్రార్థన చేసే పెదవులకన్నా సాయంచేసే చేతులుమిన్న అని మదర్ థెరెస్సా సూక్తివాని అంతరార్థాన్ని వారికి వివరించాలి. ఎదుటి వారు సాయంకోసం అలమటిస్తుంటే మనకళ్లు మూసుకొని ప్రార్థనచేస్తూ కూర్చోవడం భక్తి అనిపించుకోదు. వారికి చేతనైన సాయం చేయాలి. అప్పుడే దేవుడు సంతోషిస్తాడనే విషయాన్ని పిల్లలకు తెలియచెప్పాలి. అప్పుడే భక్తికి అర్థం. పరమార్థం.

## శుభాకాంక్షలు



**7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరు దేవుని సేవలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటూ...**

**బ్రదర్ జోసఫ్ అబ్దుల్**
గ్రేస్ మినిస్ట్రీస్, విశాఖపట్నం

## టిప్స్

❖ గాజు పాత్రలు తోమేటపుడు ఆ నీటిలో రెండు చుక్కలు నీలిమందు కలిపితే శుభ్రపడతాయి, కొత్తవాటిలా ఉంటాయి.

❖ గోరింటాకు మరకలు దుస్తులపై పడితే అరకప్పు పాలు మరగబెట్టి అందులో ఆ వస్త్రాన్ని ముంచాలి, కాసేపయ్యాక సబ్బుతో ఉతికితే సరిపోతుంది.

## హోటుగా.. ఘాటుగా సాగిన 'ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్' సెమినార్

'ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్' సెమినార్ విశాఖలో ఆగస్టు 3న జరిగింది. రాజకీయనాయకులతోబాటు క్రైస్తవనాయకులు, కాపర్లు పాల్గొన్నారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ద్వారా క్రైస్తవులకు కలిగే మేలేంటో వక్తలు చెప్పారు. ఈ సెమినార్‌లో వక్తల మాటల్లో హోటు.. ఘాటూ కన్పడింది. **ఆ వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో...**




***'క్రైస్తవనాడు' మరింత విస్తరించేట్లు మీ అనుదిన ప్రార్థనల్లో గుర్తుంచుకోమనవి. అలాగే మీ స్నేహితులకు పరిచయం చేయగలరు. మీ మీ సేవాపరిచర్య వివరాలు తెలిపి ప్రచురించుకోగలరు.***

(చాకిరేవు 7 పేజీ తరువాయి...)


దేవుని సేవకు ఎందరో ఇస్తున్న సొమ్ములెక్కువై అనేక ప్రాంతాల్లో వాటిని స్థిరాస్తులుగా మలచుకొంటూ చరాస్థులు కొంటున్న వారెక్కువైపోతున్నారనీ వింటుంటాం. ఇదంతా దుష్టత్వం. దుష్టులే అలా చేస్తారు. అది సేవకాదు. సేవ అలా చేయమని బైబిల్లో ఎక్కడా అలా వ్రాయించనూ లేదు. మీరిచ్చే సహాయం సద్వినియోగమయ్యేట్లు పర్యవేక్షణ కలిగుండండి. లేనియెడల మీ ఆస్తి వారి ఆస్తిగా మారిపోతుంది.. జాగ్రత్త సుమా!

మీరిస్తున్నది సద్వినియోగమవాలి. అలా అవాలంటే సద్గుణులకే మీరు సహకరించాలి. మీరిచ్చే ప్రతి దానికి లెక్క దేవునికి మీరే చెప్పాలి. లెక్క అడిగే దేవున్నే మనం కలిగున్నాం. ఆస్తులు కూర్చుకునే మోసగాళ్ల బారిన మీరు పడరాదనే అలా పడిన వారి వేదన్నే మేమిలా తెలుపుతున్నాం.

సేవకులు తమ బిడ్డల్ని సేవకే వారసుల్ని చేయాలి. అందుకు వారికి చిన్ననాటి నుంచే దేవుని వాక్యం, ప్రార్థన నేర్పాలి. అపుడు దేవునియందు భయభక్తులు పిల్లలకు వాటంతట అవే వస్తాయి. **పెద్దలు తాము నేర్చుకున్న బైబిలుని తమ బిడ్డలకిస్తే వారికి బ్రతుకుని దేవుడే ఇస్తాడు.** ఇది 'క్రైస్తవనాడు' తొలినాళ్ల నుంచీ చెబుతున్నదే. బైబిలంటే 'పుస్తకం' కొని ఇచ్చేయడం కాదు. బైబిలంటే వాక్యము. వాక్యమంటే దేవుడు. ఆ దేవుని బిడ్డలకు ఇవ్వండి అనగా నేర్పండి. వారికి బ్రతుకును ఆ దేవుడే నేర్పుతారు. అందుకు అక్షర సాక్ష్యంగా బైబిల్లోగల దేవుని మాట ఎలావుందో. ఏ వయసు నుంచి దేవుని వాక్యాలను నేర్పమంటుందో చదవండి.. ఆచరణలో పెట్టండి. ఆచరణలో ఇప్పటికే పెట్టిన వారిని బట్టి 'దేవునికి స్తోత్రము'.

★ **నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు 'నీ హృదయములో' ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచు నప్పుడును పండుకొనునప్పుడును లేచు నప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను.**

పై దేవుని వాక్యంలో నీ నీ అని వ్రాయబడిందని గమనించండి. అంటే దేవుని వాక్యాన్ని మనమే మన బిడ్డలతో పై వాక్యంలో చెప్పినట్లు ప్రతీచోట మాట్లాడుతూనే ఉండాలి. ఆ బాధ్యత దేవుడు మనపైనే పెట్టారన్నది గమనార్హం.




ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు మత సిద్ధాంతాలు

అన్ని దేశాలలో, అన్ని సమాజాలలో మతపరమైన కొన్ని నియమాలు ఉంటాయి. కొందరు ఆ నియమాలను ఆధారం చేసుకొని మనుష్యుల నడవడికను నియంత్రించాలని ప్రయత్నిస్తారు. తమకు నచ్చనివాడైతే చాలు మత నియమాలను అడ్డుపెట్టుకుని వాడిని నేరస్తుడి నిరూపించాలని చూస్తారు. ఫలానా నియమాన్ని పాటించలేదు. గనుకవాడు దేవుడికి వ్యతిరేకి అని ప్రచారం చేస్తారు. కొన్ని నియమాలకు అర్థం పర్థంలేని అపార్థాలను పనిగట్టుకుని కల్పిస్తారు కొందరు.

అలాంటిదే ఒకటి యేసుక్రీస్తు జీవించి ఉండగా జరిగింది. శనివారం ఏ పనులూ చేయకూడదు. అని ఒక యూదా మత సిద్ధాంతం వుంది. ఒక శనివారం రోజు యేసు సమాజమందిరంలో బోధిస్తున్నాడు. అక్కడ కుడిచేయి పడిపోయిన వాడొకడున్నాడు. పరిసయ్యులు, శాస్త్రులు అనే మత ప్రవిష్టులు కూడా అక్కడున్నారు. వాళ్ళు శనివారం రోజున ఆయనా చేయిపడిపోయిన వానిని నయం చేస్తాడేమోనని ఆయన్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. యేసుకు వాళ్ళేమి ఆలోచిస్తున్నారో తెలిసిపోయింది. ఆయన ఆ చేయి పడిపోయిన వానితో లేచి అందరి ముందు నిలుచో అన్నాడు. ఆ చేయి పడిపోయినవాడు నిలుచున్నాడు. ఆ తదుపరి యేసు సభనుద్దేశించి విశ్రాంతి రోజు ఏమి చెయ్యటం న్యాయమని మిమ్మల్ని అడుగుతున్నాను? ఒకరికి మేలు చేయటమా? లేక కీడు చేయటమా? ప్రాణాన్ని రక్షించటమా? లేక నాశనం చేయటమా? అని అన్నాడు. యేసు వాళ్ళవైపు ఒకసారి చూసి, ఆ చేయిపడిపోయిన వాడితో 'నీ చేయిచాపు'అని అన్నాడు. ఆ చేయి పడిపోయినవాడు యేసు చెప్పినట్లు చేశాడు. అతని చేయి పూర్తిగా నయమైపోయింది. ఇది చూసి ఆ మత ప్రవిష్టులకు చాలా కోపం వచ్చింది. శనివారం పనిచేయకూడదన్న నియమాన్ని తుంగలో తొక్కుతున్నాడు. గనుక యేసును చంపాలని ఆలోచించడం మొదలుపెట్టారు.

యేసు చేసింది మేలా? కీడా? అని పాఠకులు ఊహించుకోవచ్చు. అలా ఎందరికో ఎన్నో మేళ్ళు చేసిన క్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మా దగ్గర క్రొత్త నిబంధన అనే పుస్తకంవుంది. అందులోఆయనను వెంబడించినవారు చేసిన వ్యాఖ్యానాలు, అంగీకరించని వారు చేసిన విమర్శలు ఉన్నాయి. 564పేజీల ఈ పుస్తకం కావలసినవారు పోస్టు కార్డుమీద వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

***ఇదీ అడ్రసు***
***పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,***
***విశాఖపట్నం-13.***

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!




**ఆగస్టు 1**

❖ క్రీ.శ.1920న భారత జాతీయోద్యమ నాయకుడు బాలగంగాధర్ తిలక్ మరణించాడు.

**ఆగస్టు 4**

❖ క్రీ.శ.1967లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభించబడింది.

**ఆగస్టు 5**

❖ క్రీ.శ.1914 ఓహియో(అమెరికా) రాష్ట్రంలోని క్లీవ్‌లాండ్ ప్రాంతంలో ప్రపంచంలోనే తొలిసారి విద్యుత్‌తో పనిచేసే ట్రాఫిక్ సిగ్నల్లను ఏర్పాటు చేసారు.

**ఆగస్టు 6**

❖ క్రీ.శ.1906లో జాతీయోద్యమ భావాలను పెంపొందించేందుకు సర్ అరవిందో పశ్చిమబెంగాల్‌లో 'వందేమాతరం' పత్రికను స్థాపించారు.

❖ క్రీ.శ.1986లో భారతదేశపు తొలి టెస్ట్‌ట్యూబ్ బేబీ(హర్షచావ్లా, ముంబయి) జననం.

**ఆగస్టు 8**

❖ క్రీ.శ.1988లో ప్రజాస్వామిక ప్రభుత్వ ఏర్పాటు కోరుతూ బర్మాలో తిరుగుబాటు మొదలైంది. 8-08-1988నాడు మొదలైన ఆ విప్లవానికి '8888 తిరుగుబాటు'గా పేరు. ఆంగ్‌సాన్ సూకీ వెలుగులోకి వచ్చిందీ తిరుగుబాటుతోనే.

**ఆగస్టు 11**

❖ క్రీ.శ.1173 ఇటలీలో లీనింగ్ టవర్ ఆఫ్ పీసా నిర్మాణం మొదలైంది. అది పూర్తవడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది.

❖ క్రీ.శ. 2005లో టెస్టుల్లో 600 వికెట్లు సాధించిన తొలి బౌలర్‌గా ఆసీస్ స్పిన్నర్ షేన్‌వార్న్ రికార్డు సృష్టించాడు.

**ఆగస్టు 12**



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*